ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

బుధవారం 26, ఫిబ్రవరి 2025 16 పేజీలు



మహాశివరాత్రి వేడుకలకు శివాలయాలు ముస్తాబయ్యాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా వేడుకలు ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు ఆలయ కమిటీల సభ్యులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ముఖ్యంగా ఆలయాల్లో శివపార్వతుల కల్యాణాన్ని అంగరంగ వైభవంగా జరపనున్నారు. ఈ మేరకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయాల కమిటీల సభ్యులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. అభిషేకాలను నిర్వహించనున్నారు. శివపార్వతుల కళ్యాణాన్ని కనుల విందుగా తిలకించి భగవంతుని కృపకు పాత్రులు కానున్నారు.

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, ప్రభాతవార్త

# జంగమయ్య జాతరకు.. సర్వం సిద్ధం



ఖమ్మం రూరల్ మండలం తీర్థాల సంగమహేశ్వ రాయలయం, కూసుమంచి గణేశ్వ రాలయం, కారేపల్లి మండలం కోటిలింగాల, పెనుబల్లి మండలం నీలాద్రీశ్వరాలయం, మధిర లోని మృత్యుంజ స్వామి, తల్లాడ మండలం రామలింగేశ్వర దేవాలయం, సత్తుపల్లి కాకర్లపల్లి శివాలయం, బేతుపల్లి శివాలయం, వైరాలోని రామలింగేశ్వర స్వామి ఆలయం, అన్నపురెడ్డిపల్లి మల్లిఖార్జునస్వామి దేవాల యం, నగరంలోని గుంటు మల్లేశ్వరస్వామి ఆలయ ం, బ్రాహ్మణ బజార్‌లోని రామలింగేశ్వరస్వామి, రజక వీధిలోని అరుణాచలేశ్వరాలయం, నిజాంపేట శివాలయం, పిఎస్ఆర్ రోడ్ శివాలయం, శ్రీమాత కనకదుర్గ నాగలింగేశ్వరస్వామి, ధ్వంసలాపురం శివాలయాలలో మహాశివరాత్రి మహోత్స వాలు ఘనంగా నిర్వహించనున్నారు.

- నేడు శివపార్వతుల కల్యాణం
- శివుడు లింగాకారంలో ఆవిర్భవించిన రోజు ఆలయాల్లో అభిషేకాల నిర్వహణకు ఏర్పాట్లు
- ఉపవాస దీక్షలను ఆచరించనున్న భక్తులు
- శివరాత్రికి ప్రత్యేక బస్సులు



# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు.. సన్నద్ధం

కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

2వ పేజీలో...

ఉదయం 8.00 గంటల నుంచి సాయంత్రం 4.00 గంటల వరకు పోలింగ్ ఉమ్మడి వరంగల్, నల్గొండ, ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌కు జిల్లా అధికార యంత్రాంగం సర్వం సన్నద్ధమైంది. ఈ నెల 27న ఉదయం 8.00గంటల నుండి సాయంత్రం 4.00గంటల వరకు జరగనున్న పోలింగ్ కోసం రేపు జిల్లాలో 24 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. జిల్లాలో 4089 మంది ఉపాధ్యాయ ఓటర్లు ఉన్నారని ఆయన వివరించారు.

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త:

## 4089 ఓటర్ల కోసం 24 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు



ఎన్నికలు సజావుగా జరిగేందుకు 9 సెక్టర్ అధికారులు, 28 ప్రిసైడింగ్ అఫీసర్లు, మరో 27 మంది అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు, 58 ఇతర పోలింగ్ సిబ్బంది, 28 మంది మైక్రో అబ్జర్వర్లను నియమించారు. ఖమ్మంలోని కలెక్టరేట్‌లో ఎన్నికల సామాగ్రి డిస్ట్రిబ్యూషన్ కేంద్రం ఏర్పాటు చేశారు. బుధవారం ఇక్కడి నుండి ఎన్నికల విధుల సిబ్బంది పోలింగ్ సామాగ్రితో పాటు పోలింగ్ కేంద్రాలకు బ్యాలెట్ బాక్సులను, బ్యాలెట్ పేపర్లను తీసుకెళ్లారు. పోలింగ్ అనంతరం




# డోలీ బతుకులు మారేదెన్నడో..?

- అనారోగ్య సమస్య వస్తే అరిగోసలే
- అభివృద్ధి అధికారుల కాగితాలకే పరిమితం
- ప్రజాక్షేత్రంలో శూన్యం



2వ పేజీలో...

కరకగూడెం, ప్రభాత వార్త: ఎన్ని ప్రభుత్వాలు మారిన గిరిజనుల తలరాతలు మాత్రం మారడం లేదు. ఉన్నట్టుండి అనారోగ్య సమస్య కానీ, ఆపద కానీ వస్తే ఇక అంతే సంగతులు డోలీ కట్టి మోయాల్సిందే. అదృష్టం బాగుండి బాధితులు బట్ట కడితే పార్లేదు. అనేక సందర్భాలు జరగాల్సిన నష్టం జరిగిపోతుంది.

## ప్రజలు వడదెబ్బకు గురికాకుండా జాగ్రత్తలు పాటించాలి

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**

కొత్తగూడెం కలెక్టరేట్, ఫిబ్రవరి 25 - ప్రభాతవార్త: జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధ్యక్షతన తీవ్రమైన ఎండ వడదెబ్బపై జిల్లా ట్రాన్స్పోర్ట్ మీటింగ్



2వ పేజీలో...

# డోలీ బతుకులు మారేదెన్నడో ...?

(మొదటి పేజీ తరువాయి..)

ప్రస్తుత సమాజం అంబరాన్ని తాకినా అనేక గ్రామాల్లో కనీస సౌకర్యాలు లేక అవస్థలు తప్పడం లేదు. కనీస అవసర్మాలెన విద్య, వైద్య సదుపాయాలు ఇప్పటికీ కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమవుతూనే ఉన్నాయి. మారుమూల పల్లెల్లోని ప్రజలు ముఖ్యంగా అడవుల్లోని నివసించే గిరిజనులకు రవాణా సదుపాయాలు కూడా కరువు అవుతున్నాయి. ఎప్పుడైనా ఆరోగ్యం బాగోలేకపోతే డోలీ మోతలే శరణ్యం అంటున్నారు అడవి బిడ్డలు. సమయానికి ఆస్పత్రికి చేరితే సరి, లేదంటే ప్రాణాలు గాల్లో కలవాల్సిన దుస్థితి. ఆదివాసీ గ్రామాలు మాత్రం ఇంకా నరకకూపాలుగా మారుతున్నాయి. అత్యవసరం వచ్చిందంటే చాలు అడుగు తీసి అడుగు వేయాలేని దారులు... అంబులెన్స్ రాని రహదారులు, రహదారి మార్గాలు లేక అంబులెన్సులు రాక డోలిలే అంబులెన్సు అవుతున్నాయి. కరకగూడెం మండలంలోని ఏజెన్సీ ప్రాంతమైన అశ్వాపురపాడు గ్రామానికి రోడ్డు లేక అంబులెన్సు వెహికిల్ రాక అత్యవసర పరిస్థితితో బాధపడుతున్న పొడియం సూదిర్ కుటుంబ సభ్యులు డోలి మంచం కట్టుకొని రెండు, మూడు కిలోమీటర్లు మోసుకుంటూ వెళ్లి అంబులెన్సు ఎక్కిచాల్సిన పరిస్థితి మంగళవారం మండలంలో చోటుచేసుకుంది. అశ్వాపురపాడు గ్రామానికి చెందిన పొడియం సుధీర్ మంగళవారం పొద్దున్న కడుపు నొప్పి రావడంతో గ్రామానికి రోడ్డు కూడా లేకపోవడం కుటుంబ సభ్యులు 108 కి ఫోన్ చేసి సమాచారం అందిచగా అంబులెన్స్ గ్రామానికి రెండు మూడు కిలోమీటర్ల దూరంలో రోడ్డుకి వచ్చి ఆగడంతో, పొడియం సుధీర్ భార్య సుజాత కుటుంబం సభ్యులు డోలి కట్టుకొని అందులో అయినను కిలోమీటర్ల మేర మోసుకొని వచ్చి అంబులెన్సు లో ఎక్కించి కరకగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కొరకు మణుగూరు ఏరియా ఆసుపత్రికి తరలించారు.

**-అభివృద్ధి అధికారుల కాగితాలకే పరిమితం**

గిరిజనుల అభివృద్ధి కొరకు ప్రభుత్వం ప్రత్యేకంగా ఒక వ్యవస్థను ఏర్పాటు చేసి అందు బాటులో సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థలు ఏర్పాటు చేసి ఒక ఉన్నతాధికారిని నియమించినా పూర్తి స్థాయిలో గిరిజనుల సమస్యలు తీరడం లేదు. అంత అభివృద్ధి చేశాం ... ఇంత అభివృద్ధి చేశాం అని చెప్పుకునే ప్రభుత్వాలు, అధికార యంత్రాంగం కాగితాలకే పరిమితం అవుతుంది తప్ప ప్రజాక్షేత్రంలో శూన్యమని గిరిజన సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఇటువంటి విషాధ కర ఘటనలు చూసి చెమర్చే ప్రజాప్రతినిధులు, అధికారులు అప్పటికప్పుడు పరిష్కరిస్తామని హామీలు ఇచ్చినా క్షేత్రస్థాయిలో నివారణ చర్య లకు కంకణబద్ధులు కాకపోవడం విచారకరం. ఏది ఏమైనా ఇక నుంచి ప్రభుత్వాలు చొరవ తీసుకుని అత్యాశలకు పోని అమాయక ఆదివాసీలకు కనీస అవసరాలు తీర్చాలని వేడుకుంటున్నారు.

# ఇళ్ళ స్థలాల సాధన కోసం దశలవారిగా ఆందోళనలు

## మూడు జర్నలిస్ట్ యూనియన్ల నిర్ణయం



**ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి**

ఖమ్మం నియోజకవర్గంలోని ఇళ్ల స్థలాల సాధన కోసం దశలవారిగా పోరాటమే ఏకైక మార్గమని జర్నలిస్టు యూనియన్లు నిర్ణయించాయి. రాష్ట్రప్రభుత్వం గుర్తింపు పొందిన మూడు యూనియన్ల స్టిరింగ్ కమిటి సమావేశం మంగళవారం ఖమ్మం నగరంలోని టిఎన్ జివో భవనంలో జరిగింది. ఖమ్మం నియోజకవర్గంలోని జర్నలిస్టులందరికి ఇళ్ళ స్థలాల కోసం గత ప్రభుత్వం భూమి కేటాయించినప్పటికి జర్నలిస్ట్ హౌజింగ్ సొసైటికి భూమిని కేటాయించే విషయంలో ప్రసుత్త ప్రభుత్వం తాత్సారం చేస్తున్నందుకు నిరసనగా ఉద్యమమే శరణ్యమని మూడు యూనియన్లు భావించాయి. గత ప్రభుత్వంలో మంత్రివర్గ సమావేశం తీర్మాణం చేసి జివోలు జారీ చేసినప్పటికి ప్రస్తుత ప్రభుత్వం వాటిని అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నాయని సమావేశం అభిప్రాయపడింది. హైద్రాబాద్ లోని జవహర లాల్ నెహ్రూ జర్నలిస్టు హౌజింగ్ సొసైటి కి సంబంధించిన విషయంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఖమ్మం సొసైటికి అన్వయించి ప్రభుత్వం తప్పించుకునే ప్రయత్నం చేస్తుందని ఈ సమావేశం అభిప్రాయపడింది. జర్నలిస్టులకు కేటాయించిన స్థలాన్ని స్థంభాద్రి జర్నలిస్టు హౌజింగ్ సొసైటికి కేటాయించేందుకు ప్రభుత్వం పై వత్తిడి తెచ్చేందుకు ఉద్యమబాట పట్టాలని నిర్ణయించాయి. అందులోభాగంగా మార్చి మొదటి వారంలో మూడు యూనియన్లు, స్థంబాద్రి హౌజింగ్ సొసైటి ఆధ్వర్యంలో విస్త్రత స్దాయి సమావేశాన్ని ఏర్పాటు చేసి ఆ తరువాత దశలవారి ఆందోళనకు వెళ్ళాలని ఈ సమావేశం ఏకగ్రీవంగా తీర్మాణించింది. ఈ విషయాన్ని జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రుల దృష్టికి తీసుకెళ్ళిన తరువాత ఆందోళన బాట పట్టాలని మూడు యూనియన్లు ఏకగ్రీవంగా తీర్మాణించాయి. జర్నలిస్టుల కు ఇళ్ళ స్థలాలే సాధనే ఏకైక ఏజెండాగా పోరుబాట పట్టుతామన్నారు.

టియుడబ్ల్యుజె ఐజెయు ఎలక్ట్రాకిన్ మీడియా రాష్ట్ర నాయకులు నర్వనేని వెంకట్రావ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో టియుడబ్ల్యుజె (ఐజెయు)ఖమ్మం జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, టిజెఎఫ్ జిల్లా కార్యదర్శి చిర్రా రవి, స్థంభాద్రి హౌజింగ్ సొసైటి అధ్యక్షులు కనకం సైదులు, కోశాధికారి వై సాంబశివరావు, టిజెఎఫ్ ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా నాయకులు శేట్టి రజనీకాంత్ ,టిడబ్ల్యుజెఎఫ్ నుంచి రాము పాల్గొన్నారు.

# విజయవంతం అయిన సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి వారోత్సవాలు

## కృతజ్ఞతలు తెలిపిన తెలంగాణ గోర్ బంజారా ఎంప్లాయిస్ ఫెడరేషన్



**ఖమ్మం కల్చరల్ ఫిబ్రవరి 25 ప్రభాతవార్త:**

సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి వారోస్సవాలు విజయవంతం చేసినందుకు రాష్ట్ర అధ్యక్షులు భూక్యా శోభన్ నాయక్ , ప్రధానకార్యదర్శి బి. లచ్చునాయక్ , కోశాధికారి దారావత్ రాములు నాయక్ ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు . మారుమూల గోర్ బంజారా తండలా నుండి హైదరాబాద్ లోని రవీంద్ర భారతి మరియు ఢిల్లీ లోని రాంలీల మైదానం వరకు సంత్ శ్రీ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను ఒక జ్ఞాన యజ్ఞం లాగ యావత్తు బంజారా జాతి ఐక్యం గా జరుపుకోవడం మన జాతి ఓనథ్యం అన్నారు . రాబోవు రోజులలో జాతికి శుభ సూచకం అని తెలిపారు . ఈ సందర్భంగా సంఘం నిర్వహించిన కార్యక్రమాల వివరాలు వెల్లడించారు . బంజారా భవన్ ఖమ్మం , రఘునాథపాలెం జింకల తండా స్టేజి వద్ద , పాలేరు నియోజకవర్గం కూసుమంచి , పాండురంగాపురం దేవాలయం దగ్గర , ఖమ్మం సాయి గణేష్ నగర్ పెద్ద తండా , ఖమ్మం రూరల్ యూపీహెచ్ కాలనీ సేవాలాల్ దేవాలయం , ఖమ్మం సూర్యతండా ఏన్కూర్ , ఖమ్మం ఏ ఎహె ఎస్ మూలపోచారం , ఏన్కూర్ ఖమ్మం ఆరెకోడు తండా , ఖమ్మం రూరల్ , ఖమ్మం లలో జరిగిన ఉత్సవాలలో తెలంగాణ గోర్ బంజారా ఫెడరేషన్ రాష్ట్ర జిల్లా కమిటీ లు మరియు సంఘ సభ్యులు పాల్గొన్నారు అని తెలిపారు . అదేవిదంగా దేశ వ్యాప్తంగా 15కోట్ల మంది గోర్ బంజారాలు ఉత్సాహంగా ఈ జయంతి ఉత్సవాలలో పాల్గొని విజయవంతం చేశారన్నారు .

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సర్వం సన్నద్ధం

(మొదటి పేజీ తరువాయి..)

నల్గొండలోని రిసెప్షన్ కేంద్రాలకు బ్యాలెట్ బాక్సులను చేరుస్తారు. జిల్లా వ్యాప్తంగా 8 రూట్లలో పోలింగ్ కేంద్రాలకు పోలింగ్ సిబ్బందిని, సామాగ్రిని తరలిస్తున్నామని, వీటి కోసం 8 ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేశారు. ఫిబ్రవరి 27న ఉదయం 8.00 గంటల నుంచి సాయంత్రం 4.00 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని, ప్రతి ఓటర్ ప్రజాస్వామ్య ప్రక్రియలో పాల్గొని తమ ఓటు హక్కును సక్రమంగా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.

# ప్రజలు వడదెబ్బకు గురికాకుండా జాగ్రత్తలు పాటించాలి

(మొదటి పేజీ తరువాయి..)

జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగినది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... వివిధ శాఖల వారి యొక్క ప్రణాళికలను తీవ్రమైన ఎండ వడదెబ్బలకు ప్రజలు గురికాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఎండాకాలంలో తీవ్ర ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉన్నందున ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు అత్యవసరం ఉంటేనే తప్ప బయటకు రాకూడదని ముఖ్యంగా 60 సంవత్సరాలు పైబడిన వృద్ధులు బయటకు వెళ్లకూడదని సూచించారు. ఉపాధి హామీ పనులు జరిగే ప్రదేశంలో గ్రీన్ షేడ్ నెట్స్ లేదా టెంట్స్ వేయించాలని త్రాగునీటి సౌకర్యం కల్పించాలని ఆదేశాలు ఇచ్చారు. ప్రతి ఆశ వర్కర్స్ వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లను తగినంత ఉంచుకొని ప్రజలకు అందించాలని సూచించారు ఈ సమావేశంలో ఎండ తీవ్రతను ఎదుర్కొనుటకు తీసుకోవలసిన జాగ్రత్తలకు సంబంధించిన పోస్టర్స్ పాంప్లెట్స్ లను ఆవిష్కరించారు. వీటిని సోషల్ మీడియా ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ విద్యా చందన, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎల్ భాస్కర్, డీడబ్ల్యూవో లెనినా, జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ వి మధువరన్, ఇతర జిల్లా స్థాయి ఉన్నత అధికారులు పాల్గొన్నారు

# ఖమ్మం జిల్లాలో భారీ ఎత్తున గంజాయి పట్టివేత

## వాహనాల తనిఖీల్లో స్వాధీనం

## ఒడిస్సా నుండి అక్రమ రవాణా

## మరిపెడ బంగ్లా మీదుగా పూణే తరలింపు

## అంచనా విలువ 89 లక్షల పైచిలుకు

క్రైమ్ ఖమ్మం ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :



ఖమ్మం జిల్లాలో భారీ ఎత్తున గంజాయి పట్టుబడింది, పోలీసుల వాహనాల తనిఖీలో గంజాయిని స్వాధీనం చేసుకున్నారు, ఖమ్మం పోలీస్ కమిషనరేట్ కార్యాలయం నుండి మంగళవారం ఈ మేరకు ప్రకటన విడుదల చేశారు, పట్టుబడ్డ గంజాయి వివరాలు ఇలా ఉన్నాయి, వాహనాల తనిఖీలోభాగంగా చేగోమ్మ క్రాస్ రోడ్ వద్ద ఖమ్మం వైపు నుండి మరిపెడ బంగ్లా మీదుగా పూణే తరలించడానికి సిద్ధంగా ఉంది, ఓ మహేంద్ర కారు అనుమానస్పదంగా పోలీసుల కంట పడడంతో అట్టికారులో ఇద్దరు వ్యక్తులను పట్టుకున్నారు, ఈ కారులో 8 బస్తాల లో 90 గంజాయిప్యాకెట్లు స్వాధ్నీన చేసుకున్నారు, రఘు ,కాజా పాషా, ఇరువురు వ్యక్తులు ట్రావెల్స్ నడుపుతూ ఒడిశాలోని బాబు సుబ్బు రామాంజనేయులు వద్ద నుంచి గంజాయిని తక్కువ రేటుకు కొనుగోలు చేశారు, అనంతరం పూణే లోని సోహెల్ అనే అతనికి అధిక లాభాలకు విక్రయిస్తూ వ్యాపార మొదలుపెట్టాడు, వారి వద్ద నుండి పోలీసులు సుమారు 178 కేజీల పైచిలుకు రూ 89 లక్షల 43 వేల ఐదు వందల విలువచేసే గంజాయిని స్వాధీన పరుచుకున్నారు, ఈ సందర్భంగా 41 గ్రాముల బంగారం వస్తువులు, రూ 9,000 నగదు, మూడు మొబైల్ ఫోన్లు నిందితుల వద్ద నుంచి సేకరించారు, ఈ బృందంలో అడిషనల్ డీసీపీ జి ప్రసాదరావు, గ్రామీణ ఏసీపీ బి తిరుపతిరెడ్డి, సిఐ సంజీవ్, ఎస్సై సంజీవరావు తదితరులు పాల్గొన్నారు

# నేడే మహాశివరాత్రి పర్వదినం



వైరా,ఫిబ్రవరి25,ప్రభాతవార్త:
మహాశివరాత్రి అనేది శివుని రాత్రి అని కూడా పిలుస్తారు.భక్తులు పగలు, రాత్రి ఉపవాసం ఉండి శివుడిని ఆచారబద్దంగా పూజిస్తారు. మహాశివరాత్రి పూజ తెల్లవారుజామున ప్రారంభమవుతుంది. భక్తులు సూర్యోదయానికి ముందు స్నానం చేసి కొత్త దుస్తులు ధరించి శివాలయానికి వెళ్తారు. ఈ రోజు మహిళలకు అసాధారణ ప్రాముఖ్యత కలిగి ఉంది. వారు సాంప్రదాయ మహాశివరాత్రి పూజల్లో నీరు పాలు బిల్వ ఆకులు, బెరడు లేదా జుజుబే పండు వంటి పండ్లతో పాటు దూపం కర్రలు ఉపయోగిస్తారు. వారు శివలింగం చుట్టూ మూడు లేదా ఏడు ప్రదక్షిణ చేస్తారు. తర్వాత దూపం కర్రలతో పూజ చేస్తూ పాలు పోయడం, ఆకులు పండ్లు , పువ్వులు అర్పించడం జరుగుతుంది. మహాశివరాత్రి పూజల్లో ముఖ్యమైన అంశాలు ఉన్నాయి. శివలింగానికి నీరు, పాలతో స్నానం





చేయడం బిల్వ ఆకులను సమర్పించడం సూచిస్తుంది. స్నానం తర్వాత సింధూరం పోయడం ధర్మానికి ప్రతీక. పూజ సమయంలో పండ్లు సమర్పించడం వలన కోరికలు నెరవేరతాయని, దీర్ఘాయువు వస్తుందని భక్తులు నమ్మకం. దూపం కర్రలు కాల్చడం సంపదకు చిహ్నం అని తమలపాకులు ప్రాపించక కోరికల నుండి ఉద్భవించిన సంతృప్తిని సూచిస్తాయి. దీపాలు వెలిగించడం జ్ఞాన సాధనకు ప్రతీక. ఈ పండుగ యొక్క ప్రధాన అంశాలు ఒకటి. శివాలయాల్లో రాత్రంతా జాగరణ చేయడం. దీని ఫలితంగా భక్తులు జాగరణలు నిర్వహిస్తారు. ఫలితంగా మహాశివరాత్రి రాత్రి దేవాలయాలు ఓం నమశ్శివాయ అనే మంత్రాలతో ప్రతిధ్వనిస్తాయి. పురుషులు, మహిళలు శివునిని గౌరవం భక్తి పాటలు పాడుతారు. మాఘమాసం అనేక పుణ్యకార్యాలకి విశేష ఫలప్రదమైన పండుగలకి ప్రసిద్ధి చెందిందని పురాణాల వలన తెలుస్తుంది. ఈ మాఘమాసం మహత్యం మొదటి శివుడు పార్వతికి ఆ తర్వాత నారదని ద్వారా సూతునికి సూదిని ద్వారా మునిగణానికి తెలిసింది. మాఘమాసం విష్ణు ప్రీతీకరమైన పరమశివునికి అత్యంత ప్రీతికరమైన రోజు. మహాశివరాత్రి ఈ మాసంలోనే వస్తుంది. శివాయ విష్ణు రూపాయ శివరూపాయ విష్ణువే అన్నారు. అంటే ఇద్దరు అనుకునే శివకేశవులు ఒకటే అని అర్థం ప్రతి మాస్తులను మాస శివరాత్రి వస్తాయి. కాని విష్ణు ప్రీతికరమైన మాఘమాసంలో వచ్చే మహాశివరాత్రి మహత్యం ఎంతో గొప్పది. మహాశివరాత్రి రోజున భక్తులు శంకరునికి మీద భక్తితో తమ భక్తి విశ్వాసాల ప్రకటించి ఉపవాసం జపం జాగరణలతో కాలం గడిపి తమకు సుఖ సౌఖ్యము ప్రసాదించాలని కోరుకుంటారు. శివుడు భిషేక ప్రియుడు నమ్మక చమకాలతో శివుడిని అభిషేకిస్తే సంతోషించి కోరిన కోరికలు నెరవేస్తాడని ప్రతీతి. మహాశివరాత్రి వ్రతం వెనక పురాణం ఉంది. మహాశివరాత్రి ఇతిహాసాలతో నిండి ఉంది. వాటిలో అత్యంత ప్రసిద్ధమైన పార్వతిదేవి శివుణ్ణి తన భర్తగా పొందడానికి చేసిన కఠినమైన తపస్సు కథ పౌరాణిక కథనాల ప్రకారం ఆమె అంకితభావం కారణంగా పాల్గొన మాసంలో చీకటి పక్షం యొక్క 14వ రోజున శివుడు పార్వతిదేవి వివాహం చేసుకున్నారు. మహాశివరాత్రికి ఆపాదించబడిన అపారమైన ప్రాముఖ్యత శుభానికి ఇదే కారణం. గరుడ పురాణం ఈరోజే ప్రాముఖ్యత నొక్కి చెప్పే భిన్నమైన కథనాన్ని అందిస్తుంది. ఈ పురాణం ప్రకారం ఒక వేటగాడు తన నమ్మకమైన కుక్కతో వేట యాత్ర కోసం అడవిలోకి వెళ్లాడు. కాని ఖాళీ చేతులతో తిరిగివచ్చాడు. అలిసిపోయి ఆకలితో ఉన్న అతను ఒక చెరువు దగ్గర విశ్రాంతి తీసుకున్నాడు. అక్కడ బిల్వ చెట్టు క్రింద ఒక శివలింగాన్ని గమనించాడు. విశ్రాంతి కోసం అతను చెట్టు నుండి కొన్ని ఆకులు తెంపాడు. అనుకోకుండా వాటిలో కొన్ని శివలింగంపై పడ్డాయి. తన పాదాలను శుభ్రపరచడానికి అతను చెరువు నుండి నీటిని చల్లుకున్నాడు. అనుకోకుండా కొన్ని శివలింగాలపై చల్లాడు. ఈ పనులు చేస్తుండగా అతని బాణాలలో ఒకటి. అతను పట్టు నుండి జారిపోయి శివలింగం ముందు నమస్కరించాల్సి వచ్చింది. అనుకోకుండా శివరాత్రి రోజున అతను శివ పూజ ప్రక్రియ పూర్తి చేశాడు. అతని మరణం తర్వాత యముడు దూతలు అతని ఆత్మను తీసుకెళ్లడానికి వచ్చినప్పుడు శివుని పరిహారం నుండి దేవతలు అతని రక్షించడానికి వచ్చారు.

## మార్చి 8 నుంచి పండితాపురంలో రామలింగేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవ జాతర

కామేపల్లి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త:
కామేపల్లి మండలం కొమ్మినేపల్లి,పండితాపురం గ్రామంలో వేంచేసి యున్న రామలింగేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవం సందర్భంగా ప్రతి ఏడాది మహాశివరాత్రి తర్వాత 9వ,రోజున ఆనవాయితీ ప్రకారం జాతర కార్యక్రమం ప్రారంభమౌతుందని మాజీ జడ్పీటీసీ, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ తెలిపారు.శివాలయం ప్రాంగణంలో జాతర కరపత్రాలను మంగళవారం ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ... పురాతన కాలం నుండి వందల సంవత్సరాల క్రితం నుండి కొమ్మినేపల్లి, పండితాపురం గ్రామంలో కొలువై ఉన్న రామలింగేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవం ప్రతి ఏడాది పాల్గున మాసం శుద్ధ ఏకాదశి నాడు అర్ధరాత్రి 12గంటలకు జరుగుతుందని, 4రోజుల పాటు జరిగే జాతర కార్యక్రమానికి దూర ప్రాంతాల నుండి కూడా దాదాపు 50వేల మందికి పైగా ఖమ్మం, మహాబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, వరంగల్లు, సూర్యాపేట



జిల్లాల నుండి భక్తులు పాల్గొంటారని తెలిపారు.గతంలో ఇక్కడ ఎడ్లపందాలు, కబడ్డీ పోటీలు నిర్వహించడం జరిగిందని,మా చిన్నతనంలో దూర ప్రాంతాల నుండి ఎడ్ల బండ్లు కట్టుకొని వచ్చేవారని గుర్తు చేశారు.మార్చి 8న స్వామి వారి గుడికి తోరణాలంకరణ, 9న కళ్యాణం, 10న ఊరేగింపు, 11న పూర్ణాహుతి కార్యక్రమాలు సందర్భానుసారంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని మల్లిబాబు యాదవ్ వెల్లడించారు.ఈ కార్యక్రమంలో బానోతు నర్సింహానాయక్, మేకల మల్లికార్జునరావు, పూజారి రామలింగేశ్వరశర్మ, మేకపోతుల మహేష్, భూక్యా నాగేంద్రబాబు, పాటిబండ్ల ప్రసాద్, జలగం శ్రీను, శీలం పుల్లయ్య, బండి లక్ష్మీనర్సు,బండి ఉపేందర్, గుగులోత్ రవి, బొమ్మగాని పిచ్చయ్య, తురక బిక్షం, బండి ఎల్లయ్య, డేరంగుల తిరపయ్య, చల్ల మల్లయ్య, శివరాత్రి, చిన్నబాబు, దొడ్డ వెంకన్న, బాదావత్ నాగరాజు, దాసరి గురేష్, అనంతల శ్రీను, చల్ల గోపి, చిర్రా అచ్చయ్య, కుంచపు కృష్ణ, బొమ్మగాని శ్రీను, వీరన్న, సూతగాని వీరన్న, వేముల వీరబాబు, బత్తుల వీరబాబు, బుర్ర రాజాలు, సురభి, మంగమ్మ, బోనెపల్లి బాబు, తొండల ముత్తయ్య, పల్లె ఉపేందర్, ఉన్నాం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## బాల్య మిత్రుడి కుటుంబాన్ని పరామర్శించిన గాదరి కిషోర్

అనంతగిరి ఫిబ్రవరి 25 ప్రభాత వార్త:
హోదా ఏదైనా,ఆస్తి,అంతస్తులు,మతం,కులం కావేవి స్నేహానికి సాటి,రాదేది స్నేహానికి పోటీ అని తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ నిరూపించారు.వివరాలకు వెళితే మండల పరిధిలోని శాంతినగర్ గ్రామానికి చెందిన పూసపాటి వీర నరసింహారెడ్డి ఇటీవల అనారోగ్యంతో మరణించాడు కాగా బాల్యమిత్రుడు మరణ వార్త విన్న తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ తన విలువైన సమయాన్ని పక్కన పెట్టి మిత్రుడు కుటుంబాన్ని పరామర్శించేందుకు శాంతినగర్ లోని తన మిత్రుడు ఇంటికి వచ్చి కుటుంబాన్ని పరామర్శించి మిత్రుడు మిత్రుడు చిత్రపటానికి నివాళులర్పించి స్నేహ బంధాన్ని చాటుకున్నారు.అంతేకాకుండా కుటుంబ సభ్యులను అన్ని విధాలుగా ఆదుకుంటామని, అండగా ఉంటామని ధైర్యాన్ని అందించి ఓధర్చారు.అనంతరం ఆయన మాట్లాడుతూ తన బాల్య స్నేహితుడు వీర సరసింహారెడ్డి ఆకస్మికంగా మృతిచెందడం బాధాకరమని అన్నారు.అతని ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు.తన మిత్రుడి చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.ఆయన వెంట బి ఆ నల్ల భూపాల్ రెడ్డి, అఫ్జల్,మట్టపల్లి పుల్లయ్య గౌడ్ మట్టపల్లి సంధ్యా సైదులు, భూక్యా బోస్, పందిరి వీరయ్య, ఐయితబోయిన వెంకటేశ్వర్లు, రాజమోహన్ రెడ్డి, ఎస్ డి సైదా ఉన్నారు.

# నేరాలు-దారుణాలు



## ప్రతి నర్సరీకి 5వేల మొక్కలు కేటాయింపు...
## ఈత, తాటి మొక్కల పెంపకం తప్పనిసరి





కామేపల్లి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త:
మండల పరిధిలోని 24 గ్రామ పంచాయితీలలో మొక్కల పెంపకానికి ప్రభుత్వం లక్ష్యాన్ని నిర్ధేశించింది.ప్రతి పంచాయితీలో నర్సరీలలో 5,000లు చొప్పున మండలానికి 1,20,000ల కన్వర్జెన్సీ కింద 54,000లు మొక్కలు మొత్తంగా 1,74,000లు మొక్కలు కేటాయించడం జరిగింది.2024-25 సంవత్సరానికి గాను ప్రతి నర్సరీలో తప్పనిసరిగా ఈత మొక్కలు, తాటి మొక్కలు పెంచాల్సి ఉంది.వేసవికాలం ఆరంభం కావడంతో ప్రతి నర్సరీలో కూడా షెడ్ నెట్, జర్మినేషన్ లేని చోట సీడ్ గాని, నారు కానీ ఏర్పాటు చేయమని ఎంపీడీవో జి.రవీందర్ కోరారు.మండల పరిధిలోని తాళ్లగూడెం, టేకులతండా, కొమ్మినేపల్లి పంచాయితీలలో పర్యటించి ఈ మేరకు ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బందికి పలు సలహాలు, సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఏపీవో అద్దంకి శ్రీరాణి, ఈసీ దామాల వెంకటేశ్వర్లు, ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్లుకోటేశ్వరరావు,మాన్‌సింగ్, సిబ్బంది,పంచాయితీ సిబ్బంది నాగపూరి వంశీ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శివపార్వతుల కళ్యాణోత్సవాలు



కామేపల్లి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త:
కామేపల్లి శివాలయంలో శివరాత్రి ఉత్సవాలు మంగళవారం అత్యంత భక్తి శ్రద్దలతో ప్రారంభమైయ్యాయి.బుధవారం జరిగే శివపార్వతుల కళ్యాణాన్ని పురస్కరించుకొని శివాలయంలో శివునికి పంచామృత అభిషేకాలు, శాంతిహోమం, నవగ్రహ పూజ, మహాన్యాస పూర్వక ఏకదశి రుద్రాభిషేకం, చండీ హోమం, గీతా హోమం, నీరాజన మంత్రపుష్పం తదితర కార్యక్రమాలు అవధానులు జలగం భార్గవశర్మ బృందం తుంగతుర్తి సాయి రామకృష్ణ, నర్సింహా శర్మ నేతృత్వంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గొట్టుపర్తి శివాజీ, శేషారావు, దమ్మాలపాటి శివాజి, దీవెల నర్సింహారావు,బండి శ్రీను,మాజీ సర్పంచ్ అజ్మీర హరినాయక్‌దంపతులు,భక్తులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి సంక్షేమమే ప్రజా పాలన ప్రభుత్వ లక్ష్యం

కామేపల్లి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త:
అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా ప్రజా పాలన ప్రభుత్వం సీఎం రేవంత్‌రెడ్డి సారథ్యంలో ముందుకు సాగుతుందని మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి పేర్కొన్నారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఆర్థికపరంగా ఎన్నో ఇబ్బందులు ఉన్నా ఇచ్చిన మాట ప్రకారం రూ.2లక్షల రుణమాఫీ చేసిందని, రికార్డ్ స్థాయిలో వరి పంట పండిందని,అత్యధిక మద్దతు ధరతో కొనుగోలు చేయటమే కాక ప్రతి క్వింటాకు రూ. 500లు బోనస్ ప్రతి రైతు ఖాతాలో జమ చేయడం జరిగిందని చెప్పారు. ప్రతి మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు వల్ల పేద మహిళలకు ఎంతో ఉపయోగపడుతుందని, పేద, మధ్య తరగతి కుటుంబాలకు నెలకు రూ.వెయ్యి కరెంట్ బిల్లు కట్టే బాధ తప్పిందని, రూ.500లకే గ్యాస్ సిలిండర్ ఇవ్వటం వలన పేదవారికి ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు.రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, భూమి లేని నిరుపేదలకు సంవత్సరానికి 12,000లు ఇవ్వటం జరిగిందన్నారు. గవర్నమెంట్ స్కూల్‌లలో గత ప్రభుత్వంలో విద్యుత్ బిల్లులు కట్టలేదని స్కూల్‌కు కరెంట్ సరఫరా నిలిపివేశారని రేవంత్‌రెడ్డి ప్రభుత్వంలో ఫ్రీ కరెంట్ ఇస్తున్నారని తెలిపారు. ప్రభుత్వంపై బురద చల్లటం వారి అవివేకానికి నిదర్శనమన్నారు. కాంగ్రెస్ పార్టీ పేదల పక్షాన నిలబడి అభివృద్ధి సంక్షేమంతో ముందుకు తీసుకెలుతూ వెనకడుగు వేయకుండా పేదల పక్షానా నిలబడుతుందన్నారు.

## యుకలిప్టస్ తోటలో అధిక ఉత్పాదకతకు పురస్కారం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండలం తూరుబాక గ్రామంలోని మందపాటి సుధాకర్‌రెడ్డి అనే రైతు యుకలిప్టస్ తోటలలో అత్యధిక ఉత్పాదకతను సాధించినందుకు పురస్కారాన్ని అందుకున్నారు. ఐటీసీ పీఎస్‌పీడీ లిమిటెడ్‌లో రైతుల వార్షికోత్సవ సమావేశం మంగళవారం జరిగింది. ఐటీసీ పీఎస్‌పీడీ నిర్వహించిన ఫార్మర్డ్ రివార్డు అండ్ రికగ్నిషన్ స్కీ -2024 -2025లో భాగంగా దుమ్ముగూడెం మండలానికి చెందిన రైతు మందపాటి సుధాకర్‌రెడ్డి ఈ పురస్కారాన్ని అందించారు. ఈ సందర్భంగా డివిజన్ ఛీఫ్ ఎగ్జిక్యూటివ్ రాజేష్ పొన్నునూరు చేతులమీదుగా మెమోంటోను, ప్రశంసాపత్రాన్ని అందించారు. మెరుగైన సాగు విధానాలను ప్రోత్సహించేందుకు అన్ని విధాలసహకరిస్తున్నట్లు ఈ సందర్భంగా కాంపెనీ ప్రతినిధులు తెలిపారు. అత్యధిక ఉత్పాదకతను సాధించిన రైతును వారు అభినందించారు.



## శివరాత్రి సందర్భంగా చిన్నఅరుణాచలం ముస్తాబు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండలంలోని నర్సాపురం గ్రామంలో ఉన్న ద్వాదశ జ్యోతిర్లింగక్షేత్రం చిన్నఅరుణాచలం శివరాత్రి సందర్భంగా ముస్తాబైంది. శివరాత్రి పర్వదినం సందర్భంగా ఆలయంలోని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. అధిక సంఖ్యలో భక్తులు రానుండడంతో ఆలయ వ్యవస్థాపకుడు శివనాగస్వామి ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లను పూర్తిచేశారు. భక్తులు స్వయంగా 12 జ్యోతిర్లింగాలకు అభిషేకాలు చేసే బృహత్కర కార్యక్రమంకు ఏర్పాట్లు చేశామని, అరుణాచల క్షేత్రానికి వెళ్ళలేని భక్తులు చిన్నఅరుణాచలం సందర్శిస్తే ఆ అనుభూతిని పొందవచ్చునని, అందుకు భక్తులు అధిక సంఖ్యలో చిన్నఅరుణాచల క్షేత్రాన్ని సందర్శించి స్వామి వారి కృపకు పాత్రులు కావాలని శివనాగస్వామి భక్తులకు విజ్ఞప్తి చేశారు.





## నేడు శ్రీఉమానాగలింగేశ్వర స్వామివారి ఆలయంలో ప్రత్యేక పూజలు

సారపాక, ప్రభాతవార్త :

బూర్గంపహాడ్ మండలంలోని సారపాక గాంధీనగర్‌లో గల శ్రీకృష్ణమందిరం ప్రాంగణంలో వేంచేసి ఉన్న శ్రీశ్రీశ్రీ ఉమా నాగలింగేశ్వర స్వామి వారికి బుధవారం మహాశివరాత్రిని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు జరగనున్నాయి. ఈ మేరకు ఆలయాన్ని శ్రీకృష్ణ మందిర సేవా సమితి - శ్రీఉమా నాగలింగేశ్వర స్వామి వారి మందిరం కమిటీ సభ్యులు విద్యుత్ కాంతులతో ముస్తాబు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకుడు వెల్ది మోహనశర్మ, ఉప అర్చకుడు వెల్ది శివసాయికుమార్‌శర్మలు మాట్లాడుతూ .. స్వామి వారికి ఉదయం 5 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు అభిషేకాలు, అష్టోత్తర పూజలు, సాయంత్రం 5 గంటలకు స్వామి వార్లి పల్లకీ ఉత్సవం నిర్వహించబడునని తెలియజేశారు. రాత్రి 10 గంటలకు శివపార్వతుల కళ్యాణం, రాత్రి 12 గంటలకు లింగోద్భవ అభిషేకం, శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి పూజలు నిర్వహించబడునని తెలియజేశారు. కావున అధిక సంఖ్యలో భక్తులు స్వామి వారి సేవల్లో పాల్గొని తరించాలని కోరారు.



## పోలీస్ ప్రసాద్‌కు వరించిన 3 మెడల్స్

**-రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ లో మెన్ కేటగిరి లో పోలీస్ ప్రసాద్ ప్రతిభ**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

భద్రాచలం పట్టణ పోలీసు స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తున్న ప్రసాద్‌కు రాష్ట్ర 7వ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో 3 మెడల్స్ వరించాయి. జావీలిన్, 200మీటర్, త్రిపుల్ జంప్ సాధించి నేషనల్ ఛాంపియన్ షిప్ కి సెలెక్ట్ అయిన భద్రాచలం టౌన్ పీసీ 971 కె .ప్రసాద్ ను భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్‌కుమార్‌సింగ్ అభినందించారు. ఇంటర్నేషనల్ స్థాయిలో ఆడాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కానిస్టేబుల్ ప్రసాద్ మాట్లాడుతూ .. మెడల్స్ రావడానికి సహకారం అందించిన ఏఎస్పీ,సీఐ బరపాటి రమేష్,కోచ్ గిరి,మాజీ ఆర్మీ రవి రెడ్డి, జిమ్ రెడ్డిలకు, ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు



## బంధు శారద వర్ధంతి సందర్భంగా అన్నదానం

భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :

ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు సతీమణి బంధు శారద నాలుగవ వర్ధంతి సందర్భంగా మంగళవారం ఆ సంఘ కార్యాలయంలో బందు శారద చిత్రపటానికి అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు,జిల్లా గౌరవాధ్యక్షులు ఎం.వీ.ఎస్.ఎస్. నారాయణ, డివిజన్ ప్రధాన కార్యదర్శి కె .ఎస్. ఎల్. వి. ప్రసాద్, కృష్ణమూర్తి, ఆంజనేయ శాస్త్రి, ఎస్. రాజబాబు,సుబ్బయ్య చౌదరి, వి. రాంబాబు, పంపన సత్యనారాయణ,పరిటాల సుబ్బారావు, నాళం సత్యనారాయణ,దుర్గాప్రసాద్, గొర్స మురళీకృష్ణ,బి. రాజు, చుక్క రాంబాబు, వీరభద్రరావు, అక్కయ్య తదితరులు పూలు చల్లి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం సరోజినీ వృద్ధాశ్రమంలో 150 మంది వృద్ధులకు,దివ్యాంగులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుమారుడు బంధు కిరణ్ కుమార్, కోడలు అనిత తదితరులు పాల్గొన్నారు.



## భద్రాద్రి గ్రంథాలయానికి రెండు కూలర్ల వితరణ

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

భద్రాచలం తాతగుడి సెంటర్లో ఉన్న శాఖా గ్రంథాలయంనకు భద్రాద్రి ప్రముఖులు ఐటీసీ కాంట్రాక్టర్ పాకాల దుర్గాప్రసాద్,హరిత మిత్ర లయన్ డాక్టర్ గోళ్ళ భూపతి రావు కలిసి గ్రంథాలయంలో విద్యార్థులు, స్థానికులు లైబ్రరీ లో ప్రశాంతంగా గ్రంథ పఠన చేయుటకు, వేసవిని దృష్టి లో ఉంచుకొని చల్లదనం కోసం రెండు కూలర్స్ చెరో ఒకటి వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకులు జాని, కృష్ణార్జున రావు, భూషణ్ రావు,కడాలి నాగరాజు, నాగేంద్ర ప్రసాద్, బిర్రు సుధాకర్, విజయ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.






## బైఫ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గోవులకు చికిత్స

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

ఐటీసీ బంగారుభవిష్యత్ ప్రోగ్రాం ద్వారా బైఫ్ స్వచ్ఛంద సంస్థ తరుపున డా.వలి బాబా ఆధ్వర్యంలో మంగళవారం భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంకు చెందిన గోశాలలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. గోశాలలోని ఆవులలో ఎదకురాని, చూడి నిలువని పశువులని గుర్తించి 24 అవులకు గర్భకోశ వ్యాధులకు, సామాన్య వ్యాధులకు చికిత్సలు చేశారు. 28 దూడలకు నట్టలనివారణ మందులు తాగించార్టి కార్యక్రమంలో ఐటీసీ బంగారుభవిష్యత్ ప్రోగ్రాం ఎక్సుక్యూటివ్ గీతప్రవళిక, రామాలయం ఏ. ఈ. ఓ.భవానీ రామకృష్ణ, గోశాల ఇంచార్జి శ్రీనివాస రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ సదయ్యా, బైఫ్ సంస్థ క్షేత్ర అధికారి హరినాథ్,ఆనంద్ లు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థులకు మద్దతు ఇవ్వండి

**-గాంధీపథం అధ్యక్షులు డాక్టర్ బుసిరెడ్డి శంకర్ రెడ్డి**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



కాంగ్రెస్ పార్టీలో గ్రూపు రాజకీయాలు సహజమని, గతంలో కూడా గ్రూపు రాజకీయాలను గ్రూపు నాయకులను లెక్కచేయకుండా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 10 నియోజకవర్గాల్లోని 46 మండలాల్లో 674 గ్రామపంచాయతీలలో 49 వేల మంది గాంధీపథం క్యాడర్ను నిర్మించి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేసి, 2009, 2014, 2018, 2023 కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపుకు కారణమయ్యామని, ఇప్పుడు కూడా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గాంధీపథం క్యాడర్ ను నియోజకవర్గ నాయకులు ఉపయోగించుకుంటే..కాంగ్రెస్ బలపరిచిన గ్రాడ్యుయేట్ యంయల్సీ అభ్యర్థులకు మద్దతు ఇవ్వండని, లేదంటే ఆలోచించి మంచి అభ్యర్థిని బలపరచండని గాంధీపథం అధ్యక్షులు డాక్టర్ బుసిరెడ్డి శంకర్ రెడ్డి పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించి తెలంగాణ రాష్ట్ర సర్వతోముఖ అభివృద్ధి కోసం కష్టపడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మనందరం కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం ప్రభుత్వం చేపడుతున్న పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు పనిచేద్దామని గాంధీ పదం శ్రేణులకు డా.బూసిరెడ్డి శంకర్ రెడ్డి పిలుపిచ్చారు.

# దేవాదాయ స్టాండింగ్ కౌన్సిలర్‌గా అడ్వకేట్ సతీష్ కుమార్

**చర్లకు దక్కిన గౌరవం**

**-పలువురి ప్రముఖుల హర్షం**

చర్ల: పిబ్రవరి 25, ( ప్రభాతవార్త )

తెలంగాణ రాష్ట్ర దేవాదాయశాఖ స్టాండింగ్ కౌన్సిలర్ గా హైకోర్టు లో అడ్వకేట్ గా విధులు నిర్వహిస్తున్న చర్లకు చెందిన సిహెచ్.సతీష్ కుమార్ ని రాష్ట్ర ప్రభుత్వం నియమించింది.ఏజన్సీ ప్రాంతానికి చెందిన సతీష్ కుమార్ పదవి దక్కడం పై పలువురు ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు. ప్రముఖ రంగస్థల కళాకారులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు



దివంగత సీవికే రావు తనవుడే సతీష్ అరుదైన గౌరవ ప్రధమైన పదవి దక్కడం ఈ ప్రాంతానికే గౌరవ కారణం అని పిసిసి సభ్యులు నల్లపు దుర్గాప్రసాద్ అన్నారు.హైకోర్టులో గత కొంతకాలంగా విధులు నిర్వహిస్తు ఈ ప్రాంత ప్రజానికానికి పలు సేవలు చేసారని అన్నారు.తండ్రి బాటలోనే తనయుడు మారుమూల గ్రామాల ప్రజలకు ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించారని కాంగ్రెస్ పార్టీ మరో సీనియర్ నాయకలు చీమల మర్రి మురళీ కృష్ణ అన్నారు.సతీష్ కుమార్ ని అభినందిన వారిలో ఎస్కె షాజహన్, తడికల లాలయ్య, భద్రం, చింతూరి వెంకట్రావు, సీనియర్ పాత్రికేయులు దొడ్డా ప్రభుదాస్, పలువులు పట్టణ ప్రముఖులు ఉన్నారు.

# ప్రభుత్వ భూమి మాయం...?

- సర్వే నంబర్ 817/75 లోని 4.10 ఎకరాల భూమి ఎక్కడ.?
- పాల్వంచలో ప్రభుత్వ ఆస్తులకు రక్షణ కరువు.?
- కొరవడిన అధికారుల పర్యవేక్షణ

**పాల్వంచ, ఫిబ్రవరి 25 – ప్రభాతవార్త:**

నిన్నమొన్నటి వరకు ప్రైవేట్ భూములు, ప్లాట్లుగా చేసిన భూములు, లేదా లిటిగేషన్ భూములు, ఉద్యోగాలు చేస్తూ వేరే ప్రాంతాల్లో స్థిరపడిన వారికి సంబంధించిన ప్లాట్లు కబ్జాలకు గురి కావడం సర్వసాధారణమైన విషయమని చెప్పక తప్పదు.. ఎందుకంటే జిల్లా కేంద్రంగా కొత్తగూడెం ఏర్పడటం, కలెక్టరేట్ పాల్వంచకు అతి చేరువలోకి రావిడంతో పారిశ్రామిక ప్రాంతమైన పాల్వంచలో భూములకు రెక్కలొచ్చాయి. భూముల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. ఎక్కడఖాళీ జాగా దొరికినా సరే వెంటనే ఆక్రమణ దారులు వాటిపై కన్నేసి కబ్జా చేసుకొని లక్షలు దండుకుంటున్నారు. అయితే ఇప్పటి వరకు మనం ఇతరుల భూములను ఆక్రమించుకొని వాటికి సంబంధించి తప్పుడు పత్రాలు సృష్టించి ఇబ్బందులకు గురి చేస్తూ సొమ్ము చేసుకుంటున్న వారిని చూశాం కానీ... ఇప్పుడు ఏకంగా ప్రభుత్వ భూమిపైనే పడ్డారు. ఎందుకంటే ప్రభుత్వ భూమిని కబ్జా చేసుకుంటే అడిగే వారు కూడా ఉండరు... అసలు అక్కడ ప్రభుత్వ భూమి ఉందని అధికారులకు కూడా తెలిసి ఉండదు... కబ్జా చేసుకొని మన పేరు మీద పత్రాలు చేయించుకుంటే ఇక ఆ భూమి మనదే అయిపోతుందని భావిస్తున్నారో ఏమో కానీ పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని సర్వే నంబర్ 817/75లో ఉన్న 4.10 ఎకరాల భూమి ఒక్కసారిగా మాయమైపోయింది.. అయితే ఆ భూమి ఎటెళ్లిపోయినట్లు... గుంటలు, అడుగులు కాదు... ఏకంగా ఎకరాల్లో ఉన్న భూమి మాయమైపోవడం ఏంటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు...

మున్సిపాలిటీ పరిధిలోని సర్వే నంబర్ 817/75లో ఉన్న 4.10 ఎకరాల ప్రభుత్వ భూమి మాయం అయింది.. అయితే అదే జాగాలో కొంత మంది ఇళ్లు నిర్మించుకున్నట్లు తెలుస్తోంది. అయితే వారు ప్రభుత్వ భూమిలో నిర్మించారా.. లేక వారి సొంత భూముల్లో ఇళ్లను నిర్మించుకుంటున్నారా అనే విషయాన్ని నిగ్గుతేల్చేందుకు అధికారులు ఏ మేరకు పని చేస్తున్నారు అనేది ప్రజలు చర్చించుకుంటున్నారు. మండలంలో గల సీతానగర్ కాలనీ గ్రామపంచాయతీ వెనుక భాగం పట్టణ భూభాగంకు వర్తిస్తుంది. అది ప్రభుత్వ భూమి అని గతంలో తాసిల్దార్ వాటిని గుర్తించి బోర్డులు ఏర్పాటు చేశారని స్థానికులు గుసగుసలాడు. ఈ మేరకు ప్రభుత్వ భూమిలో కాదో తేల్చాల్సిన అవసరం రెవిన్యూ అధికారులకు ఎంతగానో ఉంది. అదేవిధంగా ఆ భూమిలో ఇండ్లను నిర్మిస్తూ ఉంటే పాల్వంచ మున్సిపల్ టీపీఓ అధికారి ఏమాత్రం స్పందించడం లేదు. దీంతో పలుచోట్ల భవనాలకు అనుమతులు లేకుండానే విచ్చలవిడిగా భవనాలను నిర్మిస్తున్న భవన నిర్మాణ అధికారి మాత్రం తమ డ్యూటీ కాదు అని ఏసీ గదిలో నుండి బయటికి రాకుండా కార్యాలయాలకు అంకితం అవుతున్నారని కొందరు చర్చించుకుంటున్నారు. ఇది ఇలా ఉండగా సీతానగర్ గ్రామపంచాయతీ వెనుక భాగంలో అక్రమ కట్టడాలపై మున్సిపల్, రెవిన్యూ అధికారులు ఏ మేరకు పనిచేయడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.

## - ఈ విషయం మా నోటీస్‌కు వచ్చింది : తహసీల్దార్ వివరణ...



దీనిపై పాల్వంచ తాసిల్దార్ వివరణ కోరగా మా నోటీస్ కి వచ్చిందని ఆర్ ఐ గారిని ఫీల్డ్ కి పంపించావని వారు రెండు, మూడు రోజుల్లో భూమికి సంబంధించిన పత్రాలను అందజేస్తామని తెలియజేశారు. అది ప్రభుత్వ భూమి అయితే వారిపై మేము చర్యలు తీసుకుంటామని చెప్పారు.

# వేసవిలో వినియోగదారులకు మెరుగైన, నాణ్యమైన విద్యుత్

- కొత్తగూడెం ఎస్ఈ జి.మహేందం

**లక్ష్మీదేవిపల్లి, ఫిబ్రవరి 25 – ప్రభాతవార్త:**

వేసవిలో వినియోగదారులకు మెరుగైన, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడానికి లోడ్‌కు అనుగుణంగా సిబ్బంది, అధికారులు అహర్నిశలు శ్రమిస్తు ముమ్మర చర్యలు చేపడుతున్నామని భద్రాద్రి కొత్తగూడెం సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ జి.మహేందర్ వ్యక్తం చేశారు. లోడ్ పెరిగే అవకాశం ఉన్న చోట మంగళవారం వరకు 4 పవర్ ట్రాన్స్ఫార్మర్లను నెలకొల్పామని, 4 పవర్ ట్రాన్స్ఫార్మర్ల సామర్థం కూడా పెంచామని, 146 కొత్త ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేశామని, 21 ట్రాన్స్ఫార్మర్ల సామర్థం కూడా పెంచామని చెప్పారు. గత మూడు నెలల నుండి వేసవి కాల ముందస్తు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకుని అందుకు అనుగుణంగా సరిపడా మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేశామని తెలిపారు. పీక్ లోడ్ సమయాల్లో ట్రాన్స్ఫార్మర్ల లోడ్ తెలుసుకోవడానికి తప్పని సరిగా టాంగ్ టెస్టర్ రీడింగ్ తీసుకుంటున్నామని చెప్పారు. తద్వారా పీక్ లోడ్ పెరిగే ట్రాన్స్ఫార్మర్ల సామర్థ్యాని పెంచవచ్చని చెప్పారు. సబ్ స్టేషన్ లో సూక్ష్మ లోపాలను గుర్తించడానికి థర్మల్ ఇమేజింగ్ కెమెరా లనువాడుతున్నామని, సూక్ష్మ లోపాలను వెంటనే కనుగొని సరిచేస్తూ అంతరాయాలు లేకుండా చేస్తున్నామని చెప్పారు. వోల్టేజ్‌లో హెచ్చు తగ్గులు లేకుండా ఎంతగానో కెపాసిటర్ బ్యాంకులు ఎంతగానో ఉపయోగపడుతాయని, విద్యుత్ సరఫరా వ్యవస్థలో రియాక్టివ్ పవర్ కాంపన్సేషన్ ద్వారా ఘనణీయంగా మెరుగు పరచడానికి కెపాసిటర్ బ్యాంకులు దోహద పడుతున్నాయని అన్నారు. ముందస్తుగా వేసవి కార్యాచరణ కు పూర్తిగా సిద్ధం అయ్యామని తెలిపారు.

# ఉపాధి కూలీలతో ఫారం ఫండ్ పనులు చేపట్టండి

-డి ఆర్ డి ఓ విద్య చందన

**చంద్రుగొండ ప్రభాతవార్త :**

ఉపాధి కూలీలతో ఫారం ఫ ండ్ నీటి కుంటలు పనులు చేపట్టాలని భద్రాద్రి కొత్తగూడెం డిఆర్డిఒ విద్యాచందన ఏపీఓని ఆదేశించారు చంద్రుగొండ మండలంలోని పలు గ్రామాలలో మంగళవారం ఈ జి ఎస్ కింద చేపట్టిన పలు కార్యక్రమాలను ఆమె పరిశీలించినారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధి పనులు ఎక్కువ మంది కూలీలు హాజరయ్యేలా చూడాలన్నారు ఆమె తిప్పనపల్లిలో ఉన్న కోళ్ల పెంపకం ఈ మరియు చంద్రుగొండ లో గేదెల పెంపకం షెడ్డు మద్దకూరులో మామిడి తోటలో పెంపకం పనులు పరిశీలించారు రావికంపాడులో మునగా తోటను ఆమె పరిశీలించారు ఈ కార్యక్రమంలోని ఎంపీడీవో అశోక్ ఎం పి ఓ శ్రీను తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా సేవాలాల్ జయంతి వేడుకలు

**చంద్రుగొండ ప్రభాతవార్త :**

చంద్రుగొండ మండలంలో సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకలు మంగళవారం బంజారా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా బంజారా మహిళలు బంజారా సంఘం నాయకు లఆధ్వర్యంలో స్థానిక ప్రధాన సెంటర్ మీదుగా బస్టాండ్ నుంచి సేవాలాల్ జయంతి ప్రదేశం వరకు సాంప్రదాయ నృత్యాలతో ప్రదర్శన నిర్వహించారు సేవాలాల్ చిత్రపటానికి పూలమాల లేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా జరిగిన సభలో బంజారా సంఘం నాయకులు మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ సూచించిన మార్గాన్ని బంజారా లు అనుసరించి ఆయన ఆశయాలు సాధించాలన్నారు ఈ కార్యక్రమంలోని ఆ సంఘం నాయకులు బొజ్జ నాయక్ గుగుల్ బాబు చందర్ మూడు బాలాజీ మోహన్ నాయక్ గడ్డం శ్రీను కుమార్ తో పాటు మాజీ జడ్పిటిసి వెంకటరెడ్డి సత్యనారాయణ రఘుపతి దారా బాబు తదితరులు పాల్గొన్నారు






# వేదగణితం విద్యార్థులకు ఎంతో ఉపయోగకరం

- సూపర్వైజర్ స్టడీ అవర్స్ లో వేద గణితం ప్రాక్టీస్ చేయించాలి
- ఐటీడీఏ పీవో రాహుల్

**పాల్వంచ టౌన్, ఫిబ్రవరి 25 – ప్రభాతవార్త:**

పాల్వంచ మండలం ఆదర్శ గిరిజన క్రీడా పాఠశాల కిన్నెరసానిలో భద్రాచలం ఐటిడిఏ పిఓ బి.రాహుల్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏడవ తరగతి విద్యార్థులతో తరగతి గదిలో నల్లబల్లపై వేద గణితం చేపించారు. విద్యార్థులను విడిగా వేద గణితం చేయమని సూచించగా విద్యార్థులు వాటిని బోర్డు పై రాసి చూపించారు. ఇదే సందర్భంగా గౌరవ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ ఐఏఎస్ సూచనలు సలహాలు ఇచ్చారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులకు వేదగణితం రాత్రివేళ కూడా ప్రాక్టీస్ చేయించాలని సూచించారు. అదేవిధంగా సైన్స్ లాబ్ ను పరిశీలించి ఎక్స్పైరీ డేట్స్ రసాయనాలు ఏవైనా ఉన్నాయని ప్రశ్నించారు. సైన్సు ల్యాబ్ సంబంధించిన మెటీరియల్స్ కావాలంటే తెలపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏటిడిఓ చంద్రమోహన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు లోడిగా రామారావు ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.



# రెజీనా స్కూల్ ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోవాలి: బీజేపీ

**పాల్వంచ, ఫిబ్రవరి 25 – ప్రభాతవార్త:**

పాల్వంచలోని రెజీనా కార్మెల్‌గిరి కాన్వెంట్ స్కూల్‌లో పిల్లలపై జరుగుతున్న వేధింపుల మీద మంగళవారం బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా డీఈవో కార్యాలయంలో వినతి పత్రం అందించారు.యాజమాన్యం, ముఖ్యంగా ప్రిన్సిపాల్ పిల్లలను అనేక రకాలుగా ఇబ్బంది పెడుతున్నారు. స్కూల్‌లో ఒక సంవత్సరం నుండి రెజీనా స్కూల్‌లో చదివే పిల్లలు స్కూల్ సమయానికి ఒక్క నిమిషం ఆలస్యంగా వచ్చిన పిల్లల్ని చిన్న పిల్లలు అని కూడ చూడకుండా స్కూల్‌లో 10 నుండి 15 రౌండ్ లు నడిపిస్తున్నారు. ఈ స్కూల్ లో చదివే పిల్లలు స్కూల్ యూనిఫామ్ ఉన్న అప్పుడుడప్పుడు వివిధ కారణాలతో ఒక్క రోజు యూనిఫామ్ వేసుకోకపోతే పిల్లల్ని 50 నుండి 70 వరకు గుంజీలు తీపిస్తున్నారు. ఇక్కడ చదివే విద్యార్థులు ఫీజులు కట్టే విషయంలో కొంచం ఆలస్యం అయిన చిన్న పిల్లలు అని కూడ చూడకుండా స్కూల్‌లో క్లాస్ రూమ్‌కు రానివ్వకుండా వారి తల్లి తండ్రులకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా పిల్లల్ని చాల ఇబ్బంది పెడుతున్నారు. ఎవ్వరన్న పిల్లలు మధ్యాహ్నం భోజనం కొంచం ఎక్కువ తెచ్చుకుంటే వారిని అసభ్యకరంగా మాట్లాడుతు అవమాన పరుస్తున్నారు. అనేక రకాల ఇబ్బందులకు గురి చేస్తున్న స్కూల్ యాజమాన్యం ముఖ్యంగా స్కూల్ ప్రిన్సిపాల్ పై విచారణ జరపాలని కోరుతున్నాము. ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లా గిరిజన మోర్చ జిల్లా కార్యదర్శి మాలోత్ ప్రశాంత్ నాయక్ ,భట్టు అశోక్,దొడ్డ రాంబాబు,అనిల్,రమేష్,నరసింహా లు పాల్గొన్నారు



# విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు

## -ఖండాంతరాల్లో భరత్ విద్యార్థులు

## -భరత్ లో వీడ్కోలు కార్యక్రమంలో సీఐ డీ.మధు

మధిర ఫిబ్రవరి 25 ప్రభాతవార్త:



విద్య ఉంటేనే విజ్ఞానం పెరుగుతుందని విజ్ఞానంతోనే ఉన్నత ఆశయాలతో కూడిన లక్ష్యాన్ని సాధించి భవిష్యత్తును ఉజ్వలం చేసుకునే అవకాశం ఉంటుందని మధిర సీఐ డీ మధు అన్నారు. మంగళవారం పట్టణంలోని భరత్ టెక్నో స్కూల్ విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం వర్తక సంఘం కళ్యాణ మండపంలో కరస్పాండెంట్, డైరెక్టర్ శీలం విద్యాలత వెంకటరెడ్డి ల ఆధ్వర్యంలో నిర్వహించారు. జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో సిఐ మాట్లాడుతూ మారుమూల ప్రాంతంగా ఉన్న మధిర పట్టణంలో నాలుగు దశాబ్దాలుగా పేద మధ్యతరగతి విద్యార్థుల భవిష్యత్తు లక్ష్యంగా మెరుగైన విద్య బోధన చేస్తూ భరత్ యాజమాన్యం నిర్వహించిన కృషి అభినందనీయం అన్నారు. ఈ విద్యా సంస్థల్లో విద్యను అభ్యసించిన వారు ప్రపంచంలోని అన్ని దేశాల్లో వివిధ హోదాల్లో స్థిరపడడం గర్వకారణం అన్నారు. ప్రస్తుత గ్లోబలైజేషన్ సాంకేతికత పరిజ్ఞానం అభివృద్ధి చెందిన పరిస్థితుల్లో విద్యార్థులు లక్ష్యం తో భవిష్యత్తును నిర్దేశించుకుని చదువుతోపాటు అన్ని రంగాల్లో ప్రతిభను కనపరిచే దిశగా కృషి చేయాల్సిన అవసరం ఉన్నదన్నారు. మరో అతిథిగా హాజరైన ఎంఈఓ వై. ప్రభాకర్ మాట్లాడుతూ ఎంతోమంది విద్యార్థులకు లాభాపేక్ష లేకుండా విద్యను అందించిన ఘనత వెంకటరెడ్డి విద్యాలత దంపతులకు దక్కుతుందన్నారు. విద్యా సంస్థల అధినేత శ్రీలంక రెడ్డి విద్యాలత వెంకటరెడ్డి మాట్లాడుతూ, భరత విద్యా సంస్థల లో చదివిన విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులను వైభవం చేస్తున్న చరిత్ర ఉన్నదని, దీనిని కొనసాగింపుగా ఏడాది కూడా విద్యార్థులు అదే పరంపరను కొనసాగించే దిశగా అగ్రభాగాల నిలుస్తారని అన్నారు. కార్యక్రమంలో భాగంగా ప్రతిభ పాటవాలను ప్రదర్శించిన విద్యార్థులకు మెడల్స్ జ్ఞాపికలతో అభినందించారు. అనంతరం విద్యార్థులచే సాంస్క ృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఆనందోత్సవా ఆనందోత్సవాల నడుమ కోలాహలంగా సాగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, జిల్లా అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, టీవీ రెడ్డి, కర్నాటి రామారావు, ప్రిన్సిపల్ లు జింకల కోటేశ్వరరావు, కటికల రవీందర్ రెడ్డి, ఉమా, డాన్స్ మాస్టర్ నాగరాజు లతోపాటు పలువురు పాల్గొన్నారు.

# మొక్కజొన్న పంటలను పరిశీలించిన వ్యవసాయ శాఖ అధికారులు

బోనకల్. ప్రభాతవార్త :



మండల పరిధిలోని నారాయణపురం గ్రామంలో జిల్లా వ్యవసాయ అధికారి ధనసరి పుల్లయ్య గారు మరియు సహాయ వ్యవసాయ సంచాలకులు(మధిర), స్వర్ణ విజయ చంద్ర గారు మరియు నీటి పారుదల శాఖ డీఈఈ తమ్మారపు వెంకటేశ్వర్లు గారు నీటి ఎద్దడికి గురి అవుతున్న మొక్కజొన్న పంటలను పరిశీలించారు. నారాయణపురం గ్రామంలోని మొక్కజొన్న రైతులతో ప్రస్తుత పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నారు, ఆలస్యంగా వేసిన మొక్కజొన్న పంటకు త్వరగా నీరు విడుదల చేసినట్లయితే సమస్య ఏమి వుండదు అని తెలిపారు. వారబంధి విధానంలో నీటిని విడుదల చేస్తూ ఒకటి లేదా రెండు రోజులు అదనంగా నీరు ఇస్తే బాగుంటుంది అని కోరారు. జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రాబోయే 3 లేదా 4 రోజుల్లో నీటిని విడుదల చేస్తారని, ఈ విషయాన్ని పై అధికారుల దృష్టికి తీసుకు వెళ్లారని తెలిపారు. ఒకవేళ ఎక్కడైనా పంట వడలినట్లు అనిపిస్తే 2 యూరియా ద్రావణాన్ని పిచికారి చేసుకోమని తెలిపారు. జిల్లా వ్యవసాయ అధికారి గారు ఎరువుల వినియోగంలో యూరియా అవసరం మేరకు, సిఫారసు చేసిన మోతాదులో మాత్రమే వినియోగించుకోవాలని సూచించారు. మన భూముల్లో అధికంగా బాస్వర నిల్వలు ఉన్నాయని, కావున పై పాటుగా మాత్రమే కాంప్లెక్స్ ఎరువులు వినియోగించాలి అని సూచించారు. ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం లో అర్హులైన రైతుల ఫిజికల్ వెరిఫికేషన్ సకాలంలో పూర్తి చేయాలి అని పేర్కొన్నారు.మండల కేంద్రంలో గల రైతు వేదిక నందు ప్రతి మంగళవారం నిర్వహించే రైతు నేస్తం కార్యక్రమాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోగలరని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నీటి పారుదల శాఖ తినిని ఏడుకొండలు గారు, వ్యవసాయ విస్తరణ అధికారులు షేక్ హుస్సేన్ సాహెబ్, నాగినేని నాగసాయి మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# రెండు రోజులు మద్యం దుకాణాలు బంద్

టేకులపల్లి ప్రభాతవార్త :



తెలంగాణలో ఉమ్మడి ఖమ్మం, నల్గొండ, వరంగల్ జిల్లాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ కొనసాగుతుంది. గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలు ఈ నెల 27న జరగనున్నాయి. ఈ క్రమంలో ఫిబ్రవరి 25 నుంచి 27 సాయంత్రం 4 గంటల వరకు మద్యం షాపులు ఎక్సైజ్ అధికారులు సీల్ చేశారు. దీంతో ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్న ఉమ్మడి జిల్లాల్లో రెండు రోజుల పాటు మద్యం షాపులతో కల్లు దుకాణాలు సైతం మూసివేయనున్నారు. కాగా 27 సాయంత్రం నాలుగు గంటల తర్వాత పోలింగ్ పూర్తవ్వగానే మద్యం షాపులు తిరిగి ఓపెన్ కానున్నాయి.

# ఆటోపై విరిగిపడిన చెట్టు

టేకులపల్లి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:



ప్రయాణిస్తున్న ఆటోపై చెట్టు విరిగిపడటంతో ఆటో దెబ్బతిన్న నా ఘటన మండలంలో చోటుచేసుకుంది.బాధితులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కొత్తగూడెం ఇల్లందు ప్రధాన రహదారిపై ఆటో వెళ్లే క్రమంలో అకస్మాత్తుగా బస్టాండ్ సెంటర్ ఏరియాలో చెట్టు పెద్దపెద్ద కొమ్మలు విరిగి ఆటో పై పడటం వల్ల ఆటో పూర్తిగా ధ్వంసం అయినది అని తెలిపారు. అదృష్టవశాత్తు ఆటోలో ఉన్న ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగలేదని స్థానికులు తెలిపారు.

# ఆకస్మికంగా ప్రభుత్వ పాఠశాల తనిఖీ చేసిన ఎమ్మెల్యే కోరం కనకయ్య

టేకులపల్లి, ప్రభాతవార్త:

మంగళవారం టేకులపల్లి మండలం రోళ్లపాడు గ్రామంలో ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలను మంగళవారం ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య తనిఖీలు నిర్వహించి, పాఠశాలల్లోని విద్యార్థులకు పౌష్టిక ఆహారం, నిత్యం మెనూ ను అందిస్తున్నారా లేదని ఆరా తీసి ఎట్టి పరిస్థితుల్లో అశ్రద్ధ వహిస్తే కఠిన చర్యలు తప్పవని,పాఠశాల ప్రాంగణం ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని ఉపాధ్యాయులకు, విద్యార్థులకు తగుసూచనలు చేసారు .అనంతరం విద్యార్థులతో కాసేపు సరదాగా ముచ్చటించి విద్యార్థులు చదువుకొని ఉన్నత శిఖరాలు అవరోదించాలని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్ , మండల నాయకులు ఈది గణేష్, బద్రు, ఖాన, లక్ష్మీనారాయణ, రాములు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డునిర్మాణ పనులను ప్రారంభించిన జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్

టేకులపల్లి, ప్రభాతవార్త:

మంగళవారం టేకులపల్లి మండలం రోళ్లపాడు గ్రామం నందు సీసీ రోడ్డునిర్మాణ పనులను ప్రారంభించిన జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్ .ఈ కార్యక్రమంలో నాయకులు ఈది గణేష్, చీమల లక్ష్మీనారాయణ, చీమల రాములు, ఖానా, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.






# ప్రారంభమైన శివరాత్రి ఉత్సవాలు

## -కళ్యాణానికి ముస్తాబైన మృత్యుంజయస్వామి అమ్మవార్లు

మధిర ఫిబ్రవరి 25 ప్రభాతవార్త:



మహాశివరాత్రి పర్వదినాన పురస్కరించుకొని మధిర పట్టణంలో వేంచేసి ఉన్న మహిమాన్విత శ్రీ మృత్యుంజయ స్వామి ఆలయంలో శివరాత్రి ఉత్సవాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. మంగళవారం ఉదయం ఆలయ ప్రాంగణంలో మంగళ వాయిద్యాలు నడుమ మామిడి తోరణాలను కట్టి ఉత్సవాలను ప్రారంభించారు. స్వామి అమ్మవార్లను పెళ్లి కుమారుడు పెళ్లి కుమార్తెగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అంకురారోహణ అగ్ని ప్రతిష్టాపన కార్యక్రమాలను ఆలయ అర్చకులు రాయప్రోలు వెంకట సత్యనారాయణ శర్మ, ఫణి శర్మ నా ఆధ్వర్యంలో నిర్వహించారు. అర్ధరాత్రి ఒంటిగంట నుండి లింగోద్భవ కార్యక్రమం తో తో మహా రుద్రాభిషేకాన్ని నిర్వహించనున్నారు. ఆ తర్వాత ప్రత్యేక అభిషేకాలు పూజలు కుంకుమ పూజలు ఆలయ ప్రాంగణంలో నిర్వహించనున్నారు. మధిర నియోజకవర్గంతో పాటు సరిహద్దు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున భక్తులు ఈ ఉత్సవాలకు, బుధవారం నుండి ప్రారంభమయ్యే తిరణాలకు హాజరయ్యే అవకాశం ఉన్నందున ఈ మేరకు ఏర్పాట్లను ఆలయ ఈవో కొత్తూరు జగన్మోహన్రావు నేతృత్వంలో మండలంలోని అధికారుల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో పర్యవేక్షిస్తున్నారు.



మహాశివరాత్రి ఉత్సవాలు జాతర ఏర్పాట్ల కార్యక్రమంలో భాగంగా పెద్ద ఎత్తున హాజరయ్యు భక్తులకు సంబంధించి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ అవుట్ పోస్ట్ ను ఏర్పాటు చేసి బందోబస్తు చర్యలను చేపట్టినట్లు వైరా ఏసిపి రెహమాన్, మధిర సీఐడీ మధు తెలిపారు.

# సిపిఐ పక్షాన నిలిచేందుకు శ్రేణులు సిద్ధమవ్వండి

## -సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్

బోనకల్. ప్రభాతవార్త :

త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ పక్షాన నిలిచేందుకు శ్రేణులు సిద్ధం కావాలని సిపిఐ జిల్లా సహయ కార్యదర్శి దండి సురేష్ పిలుపునిచ్చారు. మంగళవారం సిపిఐ మండల సమితి సమావేశం జక్కుల రామారావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డితో కలిసి ఆయన పాల్గొని ప్రసంగించారు. 1936 ప్రాంతంలో ఆనాడు భారత కమ్యూనిస్టు పార్టీ ముఖ్య నాయకులు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో నిష్కలంక యోధులు పారుపల్లి వెంకటరామయ్య, రావెళ్ల జానకీరామయ్యలు పార్టీ నిర్మాణంలో కీలక భూమిక పోషించరన్నారు. కమ్యూనిస్టు ఉద్యమం బోనకల్ మండలానికి ఘనమైన చరిత్ర ఉందని అన్నారు. అమరుల ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు. స్థానిక సంస్థలైన ఎంపిటిసి, సర్పంచ్ ఎన్నికలలో అధిక స్థానాలలో పోటీ చేసి ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండాలన్నారు. జడ్పిటిసి స్థానానికి కలుపుకొని వెళ్లే మిత్ర పక్షానికి గెలుపులో భాగం అవ్వాలని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడే ఎర్రజెండా గ్రామ గ్రామానికి విస్తరించాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడేది సిపిఐ మాత్రమేనని, సిపిఐ అవసరాన్ని ప్రజలు గుర్తించి కమ్యూనిస్టు పార్టీలో చేరాలని కోరారు. పార్టీ శ్రేణులు అన్ని గ్రామాలు తిరిగి కొత్త శాఖల ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు. సిపిఐ తో పాటు ప్రజాసంఘాలు రైతు, వ్యవసాయ కార్మిక, ఏఐటియూసి, యువజన, విద్యార్థి, మహిళ సంఘాల శాఖ, మండల, జిల్లా మహసభలను నిర్వహించాలని అన్నారు. జాతీయ శతాబ్ది ముంగిపు సభను లక్షలాది మందితో డిసెంబర్ 26న ఖమ్మంలో నిర్వహించేంచుకు శ్రేణుల సన్నద్ధం కావాలని, ఈ సభకు 46 దేశాల నుంచి సంహార్దక ప్రతినిధులు, వివిధ రాష్ట్రాల నుంచి ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు.

# ఉద్యమ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డి

**-విద్యారంగా పరిరక్షణ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం నర్సిరెడ్డిని గెలిపించాలి**

**-టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.రాజు,మాజీ నాయకులు రామాచారి**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

ఈనెల 27 తారీఖున జరగనున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో టిపిటిఎఫ్ ఇతర ఉద్యమ సంఘాలు బలపరుస్తున్న టీఎస్ యుటిఎఫ్ ఉద్యమ అభ్యర్థి అలుగుబెల్లి నర్సి రెడ్డి సీరియల్ నెంబర్ 4పై మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించి విద్యారంగ పరిరక్షణతో పాటు ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి. రాజు, టి పి టి ఎఫ్ మాజీ నాయకులు రామాచారి కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో మంగళవారం స్థానిక టీఎస్ యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో యుటిఎఫ్ నాయకులు ఎస్ విజయ్ కుమార్ అధ్యక్షతన జరిగిన పాత్రికేయుల సమావేశంలో యుటిఎఫ్ కార్యదర్శి బి. రాజు మాట్లాడుతూ... 2019




మార్చి 22న జరిగిన ఉమ్మడి నల్లగొండ వరంగల్ ఖమ్మం ఎమ్మెల్సీ ఎన్నికలలో ఎమ్మెల్సీ గా అలుగుబెల్లి నర్సి రెడ్డి అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలుపొందారని గెలిచిన నాటినుండి ఉపాధ్యాయుల మధ్యనే ఉంటూ విద్యారంగ పరిరక్షణతో పాటు ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న అనేక రకాల సమస్యల పరిష్కారానికి పోరాట నిర్వహించి విజయాలు సాధించారని గుర్తు చేశారు. నర్సి రెడ్డి గెలుపు అనంతరం ప్రధానంగా 2004 నుండి ఉద్యోగాలలోకి వచ్చిన ఉపాధ్యాయ అధ్యాపకులకు ఉద్యోగస్తులకు సిపిఎస్ రద్దు చేపించి ఓపిఎస్ అమలుకి పోరాటాలు నిర్వహిస్తారని హామీ ఇచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న మండల విద్యాధికారుల పోస్టుల భర్తీతోపాటు డైట్ లెక్చర్లు జూనియర్ లెక్చరర్ పోస్టులలో ప్రమోషన్లకు కృషి చేస్తారని తెలిపారు. ఐదు రకాల గురుకులాల సమయ మార్పిడి హెల్త్ కార్డులు డిప్యూటీ వార్డుల పోస్టుల మంజూరు తదితర సమస్యల పరిష్కారానికి నర్సి రెడ్డి పోరాటాలు నిర్వహిస్తారని అన్నారు.

నర్సి రెడ్డి పదవీకాలంలో ఆరు సంవత్సరాల పాటు అనేక ఉపాధ్యాయ రంగ సమస్యల పరిష్కారంతోపాటు విద్యారంగ పరిరక్షణకు కృషి చేశారని అన్నారు. ఆరు సంవత్సరాల కాలంలో తనకొచ్చిన నిధుల ఖర్చు వివరాలను డాక్యుమెంట్ రూపంలో బహిర్గతపరిచిన ఏకైక ప్రజాప్రతినిధి నర్సి రెడ్డి అని రామాచారి తెలిపారు. ఈ పత్రికల సమావేశంలో టీఎస్ ఈటీఎఫ్ జిల్లా అధ్యక్షులు బి. మురళీమోహన్, ప్రధాన కార్యదర్శి ఎం.వెంకటేశ్వర్లు, టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. రాజు, టిఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి యుటిఎఫ్ మండల అధ్యక్షులు కొమర శ్రీనివాస్ తదితరులు పాల్గొని మాట్లాడారు.

# నేడు మహాశివరాత్రి స్వామివారి కల్యాణం

బూర్గంపహాడ్, ఫిబ్రవరి 26,ప్రభాతవార్త:



బూర్గంపహాడ్ మండల పరిధిలోని నాగినేని ప్రోలు గ్రామంలో వేంచేసియున్న శివ ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా ఉత్సవాలలో భాగంగా మంగళవారం ఆలయ ప్రధాన అర్చకులు పాపకొల్లు సుధాకర్ పూజా కార్యక్రమాలు నిర్వహించి ఉదయం 7 గంటల కు కళ్యాణ ఉత్సవ మూర్తులను మంగళ వాయిద్యాలతో పవిత్రమైన గోదావరి నది తీరమున జలాభిషేకం నిర్వహించారు అనంతరం భక్తులకు అన్నసంతర్పణ కార్యక్రమం ఏర్పాటు చేశారు..సాయంత్రం 6:30 నుండి చిన్నారులచే సాంస్కృతిక నృత్య కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. నేడు మహాశివరాత్రి సందర్భంగా తెల్లవారుజామున 4.30గంటల నుండి అభిషేక కార్యక్రమం అనంతరం 9 గంటలకు రుద్రహోమం జరుపబడనని నిర్వాహకులు పేర్కొన్నారు. సాయంత్రం 6 గంటల నుండి సాంస్కృతిక కార్యక్రమాలు అనంతరం 7 గంటల నుండి అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలియజేశారు. రాత్రి 9 గంటల నుండి ఎదుర్కోలు కార్యక్రమం తదుపరి స్వామి వారి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.27వ తేదీ గురువారం ఉదయం వసంతోత్సవ సాయంత్రం4 గంటల నుండి కల్యాణోత్సవమూర్తులను మంగళ వాయిద్యాల నడుమ కోలాట నృత్యాలతో గ్రామపురవీధుల నందు ఊరేగింపు నిర్వహిస్తారని ఈ కార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# సీఈఐఆర్ పోర్టల్ ద్వారా 170 మొబైల్ ఫోన్ల రికవరీ

**- బాధితులకు అందజేసిన ఎస్పీ రోహిత్‌రాజు**

కొత్తగూడెం క్రైం, ఫిబ్రవరి 25 – ప్రభాతవార్త:

జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న భాదితులకు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా రికవరీ చేసి తిరిగి వారికి అందజేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలియజేసారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో సీఈఐఆర్ పోర్టల్ ద్వారా అందుకున్న ఫిర్యాదులతో బాధితులు కోల్పోయిన మొబైల్ ఫోన్లను కనిపెట్టడం జరిగితుందన్నారు.గత




రెండు నెలల వ్యవధిలో మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న 170 మంది భాధితులకు ఈ రోజు జిల్లా ఎస్పీ కార్యాలయంలో తిరిగి వారి ఫోన్లను అప్పగించడం జరిగింది. మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న బాధితులు వెంటనే సీఈఐఆర్ పోర్టల్‌లో ఆన్లైన్ ద్వారా అడిగిన అన్ని రకాల వివరాలను కచ్చితంగా నమోదు చేసుకుంటే సంబంధిత పోలీస్ స్టేషన్ నుండి తిరిగి వారి మొబైల్ ఫోన్లను ట్రాక్ చేసి కనిపెట్టడం జరుగుతుందని తెలియజేశారు. కావున ఎవరైనా తమ మొబైల్ దొంగిలించబడినా, పోగొట్టుకున్నా వెంటనే సీఈఐఆర్ పోర్టల్ ద్వారా తిరిగి వారి మొబైల్ ఫోన్లను పొందవచ్చునని తెలిపారు. పోర్టల్ ద్వారా పోగొట్టుకున్న తమ మొబైల్ ఫోన్ వివరాలను పొందుపరిచి ఫిర్యాదు చేయగలిగితే అట్టి ఫోన్లను సులభంగా కనిపెట్టవచ్చుని ఈ సందర్బంగా ఎస్పీ తెలిపారు. పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌ను అవతల వ్యక్తి వినియోగించాలని ప్రయత్నించినప్పుడు మాత్రమే అట్టి మొబైల్‌ను ట్రేస్ చేయగలమని అన్నారు. ఈ సందర్భంగా బాధితుల మొబైల్ ఫోన్లను కనిపెట్టి వారికి అందజేయడంలో కృషి చేసిన జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బందిని ఎస్పీ అభినందించారు. అనంతరం వారికి ప్రశంసా పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు, ఐటి సెల్ ఇంచార్జి సీఐ నాగరాజు రెడ్డి, ఐటి సెల్ సభ్యులు విజయ్, నవీన్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.







# విద్యార్థులు శ్రద్ధతో చదివి తల్లిదండ్రుల కళలను సాకారం చేయాలి

**-విశ్రాంత ప్రదానోపాద్యాయులు బివిఎస్ఎల్**

చర్ల, ఫిబ్రవరి 25 (పభాతవార్త) :

చర్లకు చెందిన ప్రముఖ వస్త్రవ్యాపారి గాదంశెట్టి నరసింహారావు, ప్రసన్న లక్ష్మి దంపతులు వారి తల్లిదండ్రులు గాదంశెట్టి బాలనర్సింహం చెంచులక్ష్మిల జ్ఞాపకార్థం వనవాసీ కళ్యాణ పరిషత్ కొమరం భీం విద్యార్ధి నిలయంకు మంగళవారం భీరువాను వితరణగా అందచేసారు. శివరాత్రి పర్వదినం సందర్భంగా విద్యార్దులకు భోజనం, మితాయిలు, అరటిపండ్లను అందచేసారు. ఈ సందర్భంగా బివిఎస్ఎల్ నర్సింహారావు మాట్లాడుతూ .. ప్రతి ఒక్కరికి విద్య ఎంతో అవసరమని, విద్యద్వారా జీవితాలను సుస్దిరం చేసుకోవచ్చని అన్నారు. విద్యార్దులు శ్రద్దతో చదివి తల్లిదండ్రుల కళలను సాకారం చేయాలన్నారు. విద్యకు గల ప్రాదాన్యతను గుర్తించి దాతలు అందచేస్తున్న సహకారం మరువ లేనిదన్నారు. నర్సింహారావు ప్రసన్నలక్ష్మి దంపతులు ఇటీవల తమ పెద్దల జ్ఞాపకార్థం రూ. 26 వేల వ్యయంతో బియ్యం, పరుపులు, కిటికీ గ్రిల్స్ అందచేసిన విషయాన్ని గుర్తుచేసారు. మరోమారు విద్యార్దులపై మమకారంతో బీరువాను అందించడం హర్షనీయమన్నారు. ప్రతి ఒక్కరూ సేవాభావం కలిగి ఆదివాసీ విద్యార్దుల ఉన్నతిలో బాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో దాత గాదంశెట్టి నర్సింహారావు, నిలయకమిటి బాద్యులు గొంది శోభన్‌బాబు, జవ్వాది మురళీకృష్ణ, గోగికార్ రాంలక్ష్మణ్, వేములపల్లి ప్రవీణ్ బాబు, గొంది ప్రసన్నకుమారి, విద్యార్దులు పాల్గొన్నారు.



# వ్యర్థాలను సమర్థవంతంగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

కొత్తగూడెం కలెక్టరేట్, ఫిబ్రవరి 25 – ప్రభాతవార్త:

వ్యర్థాలను సమర్థవంతంగా నిర్వహించడం ద్వారానే మంచి పర్యావరణం, ఆరోగ్యం మరియు ఆర్థిక ప్రయోజనాలు కలుగుతాయని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. నవభారత్ లోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ బాలికల పాఠశాల ను జిల్లా కలెక్టర్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా కలెక్టర్ విద్యార్థులతో కలిసి పాఠశాల అసెంబ్లీలో పాల్గొని విద్యార్థులతో పాటుగా ప్రతిజ్ఞ చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలలో అసెంబ్లీ చేయు విధానాన్ని కొనియాడారు. వేస్ట్ మేనేజ్మెంట్ అనేది పర్యావరణం మరియు ఆరోగ్యానికి ఎంతో ముఖ్యమని అన్నారు. వ్యర్థాలను సరైన పద్ధతిలో నిర్వహించకపోతే ఆరోగ్యం, పర్యావరణం పై ప్రతికూల ప్రభావం పడుతుందని ఆయన విద్యార్థులకు తెలిపారు. వ్యర్థాలను సేకరించడం, శుద్ధి చేయడం, పారవేయడం వంటి క్రమబద్ధమైన ప్రక్రియను వేస్ట్ మేనేజ్మెంట్ అంటారని తెలిపారు. ఈ వేస్ట్ మేనేజ్మెంట్ ద్వారా పర్యావరణ అనుకూల ఉత్పత్తులు, ప్రక్రియలను సృష్టించడమే కాకుండా కొత్త ఆదాయ మార్గాలు కూడా పెంపొందించవచ్చు అని తెలిపారు. వంటశాలలోని వ్యర్థాలనుండి కంపోస్ట్ పిట్ ద్వారా సేంద్రీయ ఎరువులను తయారు చేయవచ్చని విద్యార్థులకు తెలిపారు. విద్యార్థులు అందరూ పాఠశాలలో వ్యర్థాలను సరైన పద్ధతుల్లో నిర్వహించి పాఠశాలలో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించేలా విద్యార్థులకు, ఉపాధ్యాయులు అవగాహన కల్పించాలన్నారు. పాఠశాల ఆవరణలో ఔషధ మొక్కలు, కూరగాయ మొక్కలను నాటాలని సూచించారు.



ఈ కార్యక్రమంలో భాగంగా ఈ రోజు జన్మదినం జరుపుకుంటున్న పిల్లలకు పుస్తకాలు, పెన్నులను బహుకరించారు. రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి కరాటే ఛాంపియన్షిప్‌లో మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థులను కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు. పాఠశాల అభివృద్ధికి చేపట్టవలసిన పనులకు సంబంధించి నివేదికలు అందించాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్శనలో కలెక్టర్ వెంట పాల్వంచ మున్సిపల్ కమిషనర్ సుజాత, పాఠశాల ప్రిన్సిపల్ మైథిలి, తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 28వ తేదీ వరు మహిళా సాధికారత వారోత్సవాలు

**- గోడపత్రికలను ఆవిష్కరించిన కలెక్టర్**

కొత్తగూడెం కలెక్టరేట్, ఫిబ్రవరి 25 – ప్రభాతవార్త:



రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆదేశాల మేరకు "ఆర్థిక అక్షరాస్యత మహిళా సాధికారత" పై ఫిబ్రవరి 24 నుండి 28 వ తేది వరకు వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారిచే ప్రచురించబడిన గోడ పత్రికలను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆవిష్కరించారు. మహిళల కొరకు ఆర్థిక ప్రణాళిక, పొదుపు, నష్ట నివారణ చర్యలు, ఆర్థిక పరిపుష్టికి రుణాలు పొందడం తదితర అంశాలపై గృహిణులు, ఉద్యోగినులు, స్వయం ఉపాధి పొందాలనుకునే మహిళలకు, కళాశాల విద్యార్థినులకు అన్ని బ్యాంక్ శాఖలు, ఆర్థిక అక్షరాస్యత కేంద్రాల ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, స్వయం ఉపాధి పొందాలనుకునే మహిళలకు బ్యాంక్ అధికారులు విరివిగా రుణాలు ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రామిరెడ్డి, ఐడీవోసీ మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం సమాప్తం

## హోరా హోరీగా ఎన్నికల ప్రచారం
## ఈనెల 27న తేలనున్న అభ్యర్థుల భవితవ్యం

**ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త:**
ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం పక్షం రోజులుగా జరిగిన ఎన్నికల ప్రచారానికి మంగళవారం సాయంత్రం 4.00గంటలతో ముగిసింది. ఈనెల 27న ఉమ్మడి వరంగల్, నల్గొండ, ఖమ్మం ఉపాధ్యాయ శాసన మండలి ఎన్నికల స్థానానికి పోలింగ్ జరగనుండటంతో పోలింగ్‌కు 48గంటల ముందు ఎన్నికల ప్రచారానికి తెర పడింది. ఈ ఎన్నిక కోసం ఖమ్మం, వరంగల్, నల్గొండ ఉమ్మడి జిల్లాల పరిధిలో 24925 మంది ఉండగా పురుషులు 14960 మంది, మహిళలు 9965 మంది ఉన్నారు. ఈ ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినయోగించుకోనున్నారు. దీంతో ఎన్నికల బరిలో నిలుస్తున్న మొత్తం 19 మంది అభ్యర్థులతో పాటు వారికి మద్దతు ఇస్తున్న ఉపాధ్యాయ సంఘాలు సైతం ప్రతి ఉపాధ్యాయ ఓటర్లు నేరుగా కలిసి తన అభ్యర్థికే ఓటు వేయాలని కోరారు. ఉపాధ్యాయ సంఘాలు ఎవరికి మద్దతు ఇస్తున్నారో కూడా ప్రకటించడంతో పోరు రసవత్తరంగా జరగనుంది. ఎన్నికల ప్రచారం పోటాపోటీగా నిర్వహించారు. శాసన మండలి పునరుద్దరణ



తర్వాత ఈ నియోజకవర్గం నుంచి మొదట 2007లో జరిగిన ఎన్నికల్లో చుక్కా రామయ్య, 2013లో పూల రవీందర్ పిఆర్‌టియు, 2019లో నర్సిరెడ్డి యుటిఎఫ్ గెలుపొందారు. ప్రస్తుతం ఈ ఎన్నికల్లో సిట్టింగ్ ఎమ్మెల్సీ నర్సిరెడ్డితో పాటు మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్‌తో పాటు మరో 17 మంది పోటీ పడుతున్నారు. ఈ ఎన్నికల్లో తాము ఎవరిని పోటీకి దింపడం లేదని బీఆర్‌ఎస్ పార్టీ ప్రకటించింది. అలాగే కాంగ్రెస్ సైతం ప్రకటించినప్పటికి హర్షవర్ధన్‌రెడ్డి పిపిఆర్‌టియునాయుకుడు హర్షవర్ధన్‌రెడ్డి కాంగ్రెస్ వర్గాలు మద్దతు నిస్తున్నాయి. ఎస్‌టియు, బిసి సంఘాల మద్దతుతో మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, బరిలో ఉన్నారు. తెలంగాణ పిఆర్‌టియు నుంచి మరో అభ్యర్థి తుమ్మల శ్రీపాల్‌రెడ్డి పోటి చేస్తున్నారు. మండల జిల్లా స్థాయిలో నల్గొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాలో మండల స్థాయి నుంచి

జిల్లా స్థాయి వరకు ఉపాధ్యాయ సంఘాల నేతలు ఓటర్లను కలుసుకొని ఓట్లు తమవైపై మళ్లించుకొనే పరిస్థితి చేశారు. ప్రస్తుతం ఎమ్మెల్సీగా ఉన్న నర్సిరెడ్డి, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం ఆయన్నే గెలిపించాలని కరపత్రాలు, గ్రూప్ మీటింగ్‌ల ద్వారా ప్రచారాన్ని నిర్వహించింది. పిఆర్‌టియు నుంచి పోటి చేసే అభ్యర్థులు ఉత్కంఠగా ఉండటంతో ఆ సంఘం ఓట్లు చీలిపోయే అవకాశం ఉందని కొందరు ఉపాధ్యాయులు పేర్కొంటున్నారు.

అలాగే యుటిఐ, యుటిఎఫ్ మద్దతుతో బరిలో ఉన్న నర్సిరెడ్డికి ఎమ్మెల్సీగా ఏళ్ల అవకాశం వచ్చినిప్పటికి సమస్యలను, సమస్యల కోసం పనిచేయలేదని ప్రత్యర్థులు ప్రచారం కొనసాగించారు. దీంతో వరంగల్, ఖమ్మం, నల్గొండ, ఉపాధ్యాయ ఎన్నికకపోరు రసవత్తరంగా కొనసాగనుంది. ఈ నెల 27న జరిగే పోలింగ్‌ను బట్టి ఎన్నికల ఫలితాలను అంచనా వేసే అవకాశం ఉంది.



ఖమ్మం, కార్పొరేషన్, రఘునాధపాలెం, కల్చరల్, ఖమ్మం రూరల్

## 38 లక్షలకు ఐపీ దాఖలు

**ఖమ్మం లీగల్, ప్రభాతవార్త**
నేలకొండపల్లి మండలం కు చెందిన తిరువాయిపాటి వెంకటేశ్వరరావు రూ. 38,20,000/ రూపాయలకు దివాళా పిటిషన్ దాఖలు చేశాడు. పిర్యాది దారుడు రియల్ ఎస్టేట్, వైన్స్ వ్యాపారం చేసేవాడు. ఈ వ్యాపారాన్ని అభివృద్ధి చేయడానికి అధిక వడ్డీలకు అప్పులు చేశాడు. ఫైనాన్స్ సంస్థలు, ప్రైవేట్ వ్యక్తులు, అధిక మొత్తంలో అప్పులు చేశాడు. వ్యాపారంలో తీవ్రంగా నష్టం రావడంతో, రుణదాతల నుంచి వత్తిడి తీవ్రం కావడంతో 7గురిని ప్రతివాదులుగా చేరుస్తూ తన న్యాయవాది అయిన దేవరసెట్టి రాము ద్వారా సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో దివాళా పిటిషన్ దాఖలు చేశారు. తనను దివాళా దారుగా ప్రకటించమని పిటిషన్‌లో కోర్టును అభ్యర్థించారు.

## చెల్లని చెక్కు కేసులో సంవత్సరం జైలు శిక్ష

**ఖమ్మం లీగల్, ప్రభాతవార్త**
ఖమ్మం పట్టణంనెహ్రూ నగర్‌కు చెందిన వి.విజయకుమార్ కి చెల్లని చెక్కు కేసులోసంవత్సరం జైలు శిక్ష తో పాటుఫిర్యాదుకి 16 లక్షల 80 వేల రూపాయలు నిందితుడుచెల్లించాలని ఖమ్మం రెండవ అదనపు ప్రథమ శ్రేణి కోర్టు న్యాయాధికారి ఏపూరి బిందుప్రియ మంగళవారం తీర్పు చెప్పారు కేసు వివరాలు ఖమ్మం పట్టణం విడియోస కాలనీకి చెందినక మతంకమల్ ఫిర్యాది వద్ద నిందితుడు తన వ్యాపార అవసరాల నిమిత్తం జూన్ 23 2015నాడుపది లక్షల రూపాయలు అప్పుగా తీసుకొని అదే రోజు నిందితుడుఫిర్యాదికి ప్రాంసరీ నోటువ్రాయించి ఇచ్చినాడుఫిర్యాది తన రుణం తిరిగి చెల్లించమని ఒత్తిడి చేయగా ఏప్రిల్ 17 2018 నాడు 16 లక్షల 80000 రూపాయలకు చెక్కు జారి చేసినాడుఅట్టి చెక్కును ఫిర్యాది తన బ్యాంక్ ఖాతాలో జమ చేయగా నిందితుని ఖాతాలో సరిపడా నగదు లేనందున తిరస్కరణకు గురి అయినది యాచవరపుగోవర్ధన్ న్యాయవాదిద్వారా లీగల్ నోటీసు జారీచేసి కోర్టులో ప్రైవేటు కేసు దాఖలు చేయగా కేసును విచారించిన న్యాయాధికారి నేరం రుజువు కావడంతో ఖినిందితుడికి పై విధంగా శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారుఇది ఇదే నిందితునికి మరో కేసులో కూడా సంవత్సరం జైలుశిక్షతోపాటు ఫిర్యాదుకి 16 లక్షల 80వేల రూపాయలు చెల్లించాలని ఇదే కోర్టు న్యాయాధికారి తీర్పు చెప్పారు.

## మండలి ఎన్నికల సందర్భంగా మద్యం బంధు

### పోలీస్ కమిషనర్ ఆదేశాలు జారీ

**క్రైమ్ ఖమ్మం ఫిబ్రవరి 25 ప్రభాతవార్త**



శాసన మండలి ఉపాధ్యాయ గ్రాడ్యుయేట్ ఎన్నికల పోలింగ్ సందర్భంగా మూడు రోజులు మద్యం దుకాణాల అమ్మకాలు నిలిపి వేయాలనిజిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశించారు , ఈ ఆదేశాలు ఈనెల 25వ తేదీ సాయంత్రం నాలుగు గంటల నుంచి మొదలుకొని 27వ తేదీ సాయంత్రం నాలుగు గంటల వరకు బంద్ చేయాలని కోరారు, మెదక్ నిజామాబాద్ ఆదిలాబాద్ కరీంనగర్ వరంగల్ నల్గొండ జిల్లాలోని వ్యాపారస్తులు ఈ నిబంధనలు పాటించాల్సి ఉంటుంది పేర్కొన్నారు. ఈ మేరకు ఖమ్మం జిల్లాలోని వైన్స్ బార్ అండ్ రెస్టారెంట్లు స్టార్ హోటల్ లోని బార్లు కల్లు దుకాణాలు సైతం మూసివేయాలని తెలిపారు, ఎన్నికల కోడ్ కారణంగా వ్యాపారస్తులు సహకరించాలని ఎవరైనా నిబంధన విరుద్ధంగా వ్యవహరిస్తే శాఖ పరంగా చర్యలు ఉంటాయన్నారు,

# ఉన్నత ప్రమాణాలతో విద్యను అందించాలి





## వికాస్ స్కూల్ విద్యా విధానంలో ఆదర్శప్రాయం
## ఎమ్మెల్సీ తాత మధు
## విద్యతోపాటు విజ్ఞానదాయక కార్యక్రమాలు అవసరం
## కరస్పాండెంట్ లావ్య
## అట్టహాసంగా వికాస్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు

**ఖమ్మం విద్యా విభాగం ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:**
ఉన్నత ప్రమాణాలతో విద్యా ను అందించాలని, అందుకు అవసరమైన విద్యా విధానంలో వికాస్ స్కూల్ ఆదర్శప్రాయమని ఎమ్మెల్సీ తాత మధు అన్నారు. వికాస్ పాఠశాల 5వ వార్షికోత్సవ వేడుకలు సీక్వెల్ ప్రాంగణంలో మంగళవారం అట్టహాసంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ తాతా మధుసుధన్ , "వికాస్" విద్యాసంస్థ కరస్పాండెంట్ లావణ్య , ప్రత్యేక ఆహ్వానితులుకవి పేమ ప్రెసిడెంట్ యం. శ్రీనివాస రావు , టిఆర్‌ఎస్‌ఎంఏ ప్రెసిడెంట్ జి. కాంతారావు , 54వ డివిజన్ కార్పొరేటర్ యం . మంజుల విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తాతా మధుసుధన్ మాట్లాడుతూ ..మారుతున్న పరిస్థితులకనుగుణంగా విద్యావిధానంలో ఉన్నత ప్రమాణాలను పాటిస్తూ బోధించాలన్నారు. వికాస్ స్కూల్ విద్యా విధానంలో ఆదర్శప్రాయమని వారు చేస్తున్న కృషి అమోఘమని కొనియాడారు. పేమ ప్రెసిడెంట్ యం. శ్రీనివాస రావు మాట్లాడుతూ... విద్యార్థులకు బోధించే పద్ధతులలో పాఠం నేర్పిస్తే జీవితకాలం గుర్తుంటుందని సూచించారు. ప్రధానంగా సైన్స్, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు ఈ పద్ధతిని అవలంబించి విద్యార్థులకు చదువునేర్పిస్తే శాస్త్ర, సాంకేతిక రంగాలపై ఆసక్తి చూపుతారని తెలిపారు. జి. కాంతారావు మాట్లాడుతూ చిన్నారులలో దాగిఉన్న సృజనాత్మక నైపుణ్యాలను వెలికితీసేందుకు కృషి చేయాల్సిన



అవసరం ఉందన్నారు. వికాస్ ఇటువంటి కృషి జరపడం అభినందనీయమన్నారు. "వికాస్ " విద్యాసంస్థల కరస్పాండెంట్ లావణ్య మాట్లాడుతూ చదువు అంటే పుస్తకాలు, అక్షరాలు మాత్రమే కాదని క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలవంటి ఇతర విజ్ఞానదాయక కార్యక్రమాలలో విద్యార్థులకు భాగస్వామ్యం కల్పిస్తే మరింత ఉన్నతంగా రాణిస్తారన్నారు. తల్లిదండ్రులు మార్కులు చూసి ఇతర విద్యార్థులతో పోల్చకుండా ఉండటం, పిల్లలపై భారం పెంచడం వంటివి చేయరాదని అన్నారు. మార్కులనేవి ప్రతిభ కొలమానం కావన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఉపాధ్యాయే తర సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామాల్లో ఆశావహుల హడావుడి

**-రాష్ట్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియ ప్రకటన.?**

**-బీసీ కోటాలో వాటాపై తర్జనభర్జన**

కరకగూడెం, ప్రభాత వార్త:

సర్పంచుల పదవీ కాలం ముగియడంతో దాదాపు కొంత కాలంగా గ్రామపంచాయితీలలో పాలన స్తంభించింది. ప్రత్యేకాధికారులకు గ్రామ పంచాయతీలు అప్పగించినప్పటికీ వారికి కేటాయించిన బాధ్యతలు నిర్వర్తించడంలో నూటికి నూరు శాతం విఫలమయ్యారనే చెప్పాలి. పంచాయతీలకు నిధులు లేకపోవడం, బాధ్యతాయుతంగా నిలబడే సర్పంచ్ పదవిలో లేకపోవడంతో మండలంలోని 16 గ్రామపంచాయతీల పరిధిలోని గ్రామాల్లో పాలనా వ్యవస్థ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారిపోయింది. గత ఏడాది జూన్ నెలతో ఎంపీటీసీ జడ్పీటీసీ ల పదవీ కాలం కూడా ముగియడంతో క్షేత్ర స్థాయి పరిపాలన అస్తవ్యస్తంగామారింది. ఎంపీ ఎన్నికల అనంతరం పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తామని ప్రభుత్వం చెప్పినప్పటికీ కాస్త ఆలస్యమైనా ప్రస్తుతం గ్రామపంచాయతీ ఎన్నికల ప్రక్రియ పై అడుగులుపడుతున్నాయి. ప్రస్తుతం అసెంబ్లీ సమావేశాలలో రాష్ట్ర బడ్జెట్ పై చర్చలు, ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతుండగా, అనంతరం స్థానిక సంస్థల ఎన్నికలపై దిశా నిర్దేశం జరిగే అవకాశాలున్నాయి. అయితే రానున్న గ్రామపంచాయతీ ఎన్నికలలో కనీస అర్హత ఇంటర్12వ తరగతిగా నిర్ణయిస్తే మండలంలో గత పాలకులు అర్హత కోల్పోయే అవకాశం ఉండగా దీనిపై ఎలాంటి నియమాలుండబోతున్నాయోనని వారు తర్జన భర్జన పడుతున్నారు. ఇక స్థానిక సంస్థల ఎన్నికలలో ఈసారి బీసీ ల కోటా కూడా పెరిగే అవకాశం ఉండడంతో ఇప్పటికే కులగణన పై సానుకూలంగా ఉన్నా రాష్ట్ర ప్రభుత్వం, బీసీ రిజర్వేషన్ విషయంలో కాస్త ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉండగా దీనిపై ప్రజల్లో ఎలాంటి స్పందన ఉంటుందోనని ప్రజాప్రతినిధులు ఆలోచనలో పడుతున్నారు. కాగా సంపూర్ణంగా అమలుకాని ఆరు గ్యారంటీలు ఒకవైపు 2 లక్షలు ఏక కాల రుణమాఫీ హామీ అమలులో జాప్యం వంటి సమస్యలు మరోవైపు ఉన్నప్పటికీ లక్ష లోపు రుణమాఫీ పొందిన వారే అధికంగా ఉండడంతో గ్రామాల్లో వారినుండి సానుకూల స్పందన వస్తుందని ఆశభావం లో ఉన్నట్లు తెలుస్తుంది. ఏజెన్సీ గ్రామాల్లో కరెంటు కోతలు, గృహ జ్యోతి, రైతు భరోసా, రూ.4000 వృద్ధాప్య చేయూత ఆరు గ్యారంటీ ల అమలులో వైఫల్యం వంటి వ్యతిరేకతలున్నప్పటికీ ,క్షేత్రస్థాయిలో ప్రతిపక్షపార్టీకి సంబంధించిన నాయకులు పెద్దగా లేకపోవడం అధికార పార్టీకి స్థానిక ఎన్నికలలో కలిసొచ్చే అంశంగా చెప్పొచ్చు. బరిలో ఉండాలని ఇప్పటికే అధికార పార్టీ నాయకులు స్థానిక ఎమ్మెల్యేతో మంతనాలు జరుపుతున్నారు. మరికొద్ది రోజుల్లో గ్రామాల్లో మళ్ళీ ఎన్నికల వేడి మొదలు కానుంది.







## షార్ట్ సర్క్యూట్ తో పూరిల్లు దగ్ధం

పినపాక ప్రభాత వార్త, ఫిబ్రవరి 25:

మండల పరిధిలోని తోగ్గూడెం గ్రామానికి చెందిన బడే ముత్తయ్య పూరిల్లు షార్ట్ సర్క్యూట్ తో మంగళవారం కాలిపోయింది. విషయం తెలుసుకున్న స్థానిక రెవిన్యూ ఇన్స్పెక్టర్ సీ హెచ్ గణపతి సంఘటన స్థలానికి చేరుకొని బాధిత కుటుంబ సభ్యుల వివరాలు సేకరించారు. ఘటన పై ఉన్నత అధికారులకు నివేదిక సమర్పించి న్యాయం జరిగేలా చూస్తామని అన్నారు. నిలువ నీడ కోల్పోయిన ముత్తయ్య కుటుంబం సహాయం కోసం ఎదురు చూస్తున్నారు.



## ఆదివాసి నాయకుల ఆధ్వర్యంలో గిర్దావర్ లకు కు సన్మానం

పినపాక ప్రభాత వార్త, ఫిబ్రవరి 25:

తాసిల్దార్ కార్యాలయంలో గిరిధావర్1 గా బాధ్యతలు చేపట్టిన గణపతిని జాతీయ ఆదివాసి గిరిజన అభ్యుదయ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం గిర్దావర్ లైన రమేష్, గణపతి లను సంఘం ఆధ్వర్యంలో శాలువా లతో ఘనంగా సత్కరించారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండే అధికారులు విధులు నిర్వహించడం అభినందనీయమనీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గొగ్గల రామకృష్ణ దొర, మండల అధ్యక్షులు కొమరం శీను అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి కుర్సం సారయ్య , సంఘం నాయకులు పాల్గొన్నారు.



## ఆపరేటర్లకు న్యాయం చేయాలి

**- మణుగూరు ఏరియా జీఎంకు ఐఎన్‌టీయూసీ నాయకుల వినతి**

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 25 :

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీకేఓసీలో ఫైనల్‌టెస్ట్‌లో డిస్‌క్వాలిఫైడ్ అయిన ఐదుగురు ఆపరేటర్లను న్యాయం చేయాలని కోరుతూ ఏరియా ప్రాతినిధ్య సంఘం ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో మంగళవారం ఏరియా జీఎం దుర్గం రామచందర్‌కు వినతిపత్రం అందజేశారు. ఐదుగురు ఆపరేటర్లకు డీగ్రేడు పదోన్నతి కల్పించాలని, ఇప్పటికే వారు టీటీసీలో శిక్షణ కూడా పొందారని, వారికి యాజమాన్యం పదోన్నతులు ఇచ్చి ప్రోత్సహించాలని ఏరియా జీఎంను కోరినట్లు ఏరియా ప్రాతినిధ్య సంఘం నేత వి.కృష్ణంరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ నాయకులు షేక్ అబ్దుల్‌రవూఫ్, రామారావు, అజిత్ తదితరులు పాల్గొన్నారు.



## సమగ్ర సస్యరక్షణ చర్యలపై అవగాహన

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 25 :

మణుగూరు మండలంలోని అన్నారం, కమలాపురం గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి రాహుల్‌రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి కొమరం లక్ష్మణరావులు మంగళవారం పర్యటించారు. ఈపర్యటనలో భాగంగా వరిపొలాలు సందర్శించి వరి పంటకు సంక్రమించే చీడపీడలు, తెగుళ్ల నివారణకు చేపట్టవలసిన సమగ్ర సస్యరక్షణ చర్యలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రైతులు బత్తుల శ్రీను, మాటూరి శ్రీను, వనగంటి వీరన్న తదితరులు పాల్గొన్నారు.



## క్షయవ్యాధిపై అవగాహన

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 25 :

మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో మంగళవారం కూనవరం గ్రామంలో క్షయవ్యాధిపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమంలో డాక్టర్ నిషాంత్‌రావు మాట్లాడుతూ.. భారతదేశంలో క్షయవ్యాధిని పూర్తిగా నివారించేందుకు సంయుక్త భాగస్వామ్యంలో నిర్వహిస్తున్న వందరోజుల ముమ్మరకృషి కార్యక్రమం నిక్షయ్‌షివిర్‌లో భాగంగా అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఏవో కి ఫెర్టిలైజర్ షాపుల యజమానుల మద్దతు

అశ్వాపురం, ప్రభాతవార్త, ఫిబ్రవరి 25 :

ఏసీబీ అధికారులకు పట్టుబడ్డ అశ్వాపురం వ్యవసాయాధికారి సాయి శాంతన్ కుమార్ కు అశ్వాపురం మండలం ఫెర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ షాపుల యజమానుల సంఘం మద్దతు ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా యజమానులు మాట్లాడుతూ వ్యవసాయ అధికారి నిజాయితీపరుడన్నారు. ఎల్లవేళలా రైతులకు అందుబాటులో ఉంటూ సేవలు అందించేవారని, ఎరువులు, పురుగు మందుల షాపులను నిత్యం పర్యవేక్షిస్తూ నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకునేవారని ఒక నీతి నిజాయితీ గల అధికారిని కొంతమంది తమ స్వలాభాపేక్ష కోసం వ్యవసాయ అధికారిని కావాలని ఏసీబీ కేసులో ఇరికించారని ఆరోపించారు. కొంతమంది ఎరువులషాపు యజమానులే కావాలని వ్యవసాయ అధికారిని ఏసీబీకి పట్టించారని వస్తున్న వదంతుల్లో ఏ మాత్రం నిజం లేదని దీన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని ఎరువులు పురుగుమందుల షాపుల అశ్వాపురం మండల అసోసియేషన్ తరుపున ఖండిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫెర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ యజమానులు నూకారపు బిక్షమయ్య, సోమ వెంకటరెడ్డి, సోమ శ్రీధర్ రెడ్డి, సురేందర్ రెడ్డి కోటిరెడ్డి, చెలమల శివారెడ్డి, వేణరెడ్డి, జగదీష్, సంజీవ్ నాయక్, మోహన్ రెడ్డి, రవి, శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.

## ఎమిలీస్కూల్ లో ఫుడ్ ఫెస్టివల్

అశ్వాపురం, ప్రభాతవార్త, ఫిబ్రవరి 25:

అశ్వాపురం మండలంలోని ఎమిలీ పబ్లిక్ స్కూల్ లో ఫుడ్ ఫెస్టివల్ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. పాఠశాల కరస్పాండెంట్ ములకలపల్లి గోపీనాథ్ ఫెస్టివల్ స్టాల్ ను ప్రారంభించి, పాఠశాల విద్యార్థులు తయారు చేసుకుని వచ్చిన వివిధ ఆహార వంటకాల రుచులను పరిశీలించి నగదు చెల్లించి పదార్థాలను కొనుగోలు చేశారు. అనంతరం పాఠశాలలోని మొత్తం విద్యార్థులు వారికి నచ్చిన ఆహార పదార్థాలను కొనుగోలు చేసి రుచులను ఆరగించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గోపీనాథ్ మాట్లాడుతూ విద్యార్థులందరికీ శివరాత్రి శుభాకాంక్షలు తెలియజేస్తూ మన పాఠశాలలో ఈరోజు ఫుడ్ ఫెస్టివల్ వేడుక చేయటం చాలా సంతోషకరంగా ఉందని, ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు సహకరించిన తల్లిదండ్రులకు, పాఠశాల ఉపాధ్యాయురాల్లకు కృతజ్ఞతలు తెలియజేశారు.




## ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలించిన సీఐ

అశ్వాపురం, ప్రభాతవార్త, ఫిబ్రవరి 25:



అశ్వాపురం మండలంలోని చింతిర్యాల గ్రామంలో దక్షిణ కాశీగా పేరొందిన శివాలయంలో ఈనెల 26,27,28 తేదీల్లో మూడు రోజుల పాటు నిర్వహించనున్న మహా శివరాత్రి మహోత్స వాల ఏర్పాట్లను మంగళవారం అశ్వాపురం సిఐ అశోక్ రెడ్డి పరిశీలించారు. ఆలయ పరిసరాలు, గోదావరి నదీ పరివాహక ప్రాంతాలను సందర్శించి పలు సూచనలు చేశారు. దర్శనానికి వచ్చే సందర్శకులకు క్యూ లైన్లు ఏర్పాట్లు చేసుకోవాలని, చక్రతీర్థ స్నానాల రోజున గోదావరి నదిలో స్నానానికి అనుకూలంగా ఉండే ప్రదేశాలను పరిశీలించారు. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రశాంతంగా ఉత్సవాలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఆలయ కమిటీ వారికి సూచించారు.

# వినియోగదారులకు బిల్లులు ఇవ్వకుండా జీరో దందా..

## -జిఎస్టి ఎగవేతతో ప్రభుత్వానికి కోట్లలో నష్టం..

## -చోద్యం చూస్తున్న అధికారులు..

**ఇల్లందుటౌన్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:**

పట్టణంలోని కొంతమంది వ్యాపారులు సరుకులు కొనుగోలు చేసిన వినియోగదారులకు బిల్లులు ఇవ్వడం లేదు. గత కొన్ని సంవత్సరాలుగా ఈ జీరో దందా నడిపిస్తూ కోట్లలో అక్రమార్జనకు పాల్పడుతున్నారు. దీంతో ప్రభుత్వాలకు కూడా అదే స్థాయిలో తీవ్ర నష్టం వాటిల్లుతున్నది. అయినా సంబంధిత అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడడం లేదు. ఈ విధమైన వ్యవహార శైలితో ప్రజలలో కూడా అధికారులపై అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ప్రభుత్వాలకు పన్నుల చెల్లింపులు లేకుండా అక్రమ లావాదేవీలు పెరుగుతున్న నేపథ్యంలో అనేక సంచలన విషయాలు వెలుగు చూస్తున్నాయి. పట్టణంలోని ఆంబజార్, పాత బస్టాండ్ ప్రాంతాల్లోని కొన్ని హోల్ సేల్, రిటైల్ షాపులు నెలకు లక్షల్లో వ్యాపారం చేస్తున్నాయి. వినియోగదారులకు మాత్రం వ్యాపారులు సరైన బిల్లులు ఇవ్వకుండా ప్రభుత్వ ఖజానాకు భారీగా గండి కొడుతున్నారు. వ్యాపార అభివృద్ధి పేరుతో ప్రభుత్వాన్ని మోసం చేస్తున్న విషయం అధికారులకు



తెలియదా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఆమ్ బజార్లో నడుస్తున్న ఓ పెద్ద హోల్ సేల్ అండ్ రిటైల్ షాప్ తో పాటు దానికి కూత వేటు దూరంలో ఉన్న మరొక భారీ మార్ట్ ను తలదన్నే స్థాయిలో ఉన్న షాపులో రోజుకు లక్షల్లో లావాదేవీలు జరుగుతున్నాయి.




పాత బస్టాండ్ ప్రాంతంలోనూ ఇదే తరహాలో ఎలక్ట్రికల్ షాపు దాని పక్కనే మరో రిటైల్ షాప్ కూడా అక్రమ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నట్లు సమాచారం. అయినా వినియోగదారులకు బిల్లులు ఇవ్వకుండా మోసం చేస్తున్నారు. పట్టణ నడిబొడ్డులో ఇంత ఆర్థిక అరాచకత్వం కొనసాగుతున్నా ఎవరూ పట్టించుకోవడంలేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కొంతమంది వ్యాపారులు మాత్రం జిఎస్టి ఇతర పనులను చెల్లిస్తూ నిజాయితీగా తమ వ్యాపారాలను కొనసాగిస్తున్నారు. కానీ మరి కొంతమంది మాత్రం జీరో దందా చేస్తూ ప్రభుత్వాలకు ఎటువంటి బిల్లులు చెల్లించకుండా నల్లధనాన్ని పోగేసుకుంటున్నారు. సామాన్య ప్రజల వద్ద నుండి ముక్కుపిండి పన్నులు వసూలు చేస్తున్న ప్రభుత్వం బడా బాబులకు మాత్రం అనధికారిక వెసులుబాటు కల్పించడంలో ఉద్దేశం ఏమిటని నిలదీస్తున్నారు.

### -అధికారులు ఎప్పుడు స్పందిస్తారు..

పన్నులు ఎగవేస్తున్న వ్యాపారులపై దేశవ్యాప్తంగా అనేక దాడులు, ఆడిట్లు చేస్తూ కోట్లాది రూపాయలు వసూలు చేస్తున్న అధికారులకు ఇక్కడ మాత్రం జరుగుతున్న అక్రమ వ్యాపారాలు కనిపించడం లేదా అని సామాన్యులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొనుగోలుదారులకు బిల్లులు ఇవ్వకుండా కోట్లాది రూపాయలు అక్రమంగా సంపాదిస్తున్న వ్యాపారులపై తక్షణమే దాడులు చేసి లెక్క తేల్చాలని కోరుకుంటున్నారు. వ్యాపారులు తప్పు చేసినట్టు తెలితే లైసెన్స్ రద్దుచేసి చట్ట ప్రకారం కఠినంగా శిక్షించి, ప్రభుత్వ ఆదాయాన్ని పెంచాలని కోరుతున్నారు.

# కాంగ్రెస్ ను విమర్శిస్తే ఖబర్దార్

**ఇల్లందు, అర్బన్ ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :**

సిపిఐ (యంఎల్ ) మాస్ లైన్ నేతలు కాంగ్రెస్ పార్టీ, ముఖ్యమంత్రి, మంత్రులను విమర్శిస్తే ఖబర్దార్ అని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, మాజీ వైస్ యంపిపి మండల రాము, మండల అధ్యక్షుడు పులి సైదులు హెచ్చరించారు. మంగళవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అన్నారు. గతంలో 5 సార్లు ఎమ్మెల్యేగా కొనసాగిన గుమ్మడి నరసయ్య ఏమి అభివృద్ధి చేశారో చెప్పాలని పేర్కొన్నారు. గతంలో సిసి రోడ్లు మంజూరు చేశారా అని ప్రశ్నించారు. గుమ్మడి ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో గ్రామాలను అంధకారంలోకి నెట్టి వేయడం జరిగిందని విమర్శించారు. గుమ్మడి గతంలో తన కుమార్తె ఎమ్మెల్యే టికెట్ కోసం బిఆర్ఎస్ నేతలను కలిశారని, ఆ పార్టీ ముందుండి గుమ్మడితో ప్రభుత్వాన్ని అబసుపాలు చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. అసలు గుమ్మడి నరసయ్య మాస్ లైన్ పార్టీనా, బిఆర్ఎస్ పార్టీనా అనేది అర్థం కావడం లేదన్నారు. 2014లో కోరం కనకయ్య ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో సబ్ స్టేషన్ మంజూరు చేసినట్టు గుర్తు చేశారు. నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే కోరం కనకయ్య అభివృద్ధి చేయలేదని, కాంగ్రెస్ హామీలు 420 అని విమర్శించడం ఏమిటని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని తప్పనిసరిగా అమలు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. అసలు సీతారామ ప్రాజెక్ట్ కు బీజం వేసిందే కోరం కనకయ్య అన్నారు. గత ఎమ్మెల్యే వైఖరి వల్లనే సీతారామ ప్రాజెక్ట్ ఇల్లందు నియోజకవర్గానికి కాకుండా ఇతర ప్రాంతానికి తరలి వెళ్లినట్లు పేర్కొన్నారు. గతంలో ఎమ్మెల్యేగా ఉన్న కోరం కనకయ్య 21 ఇంక్లైన్ గనిని మూసి వేస్తే ప్రస్తుత మంత్రి తుమ్మల చొరవతో మరల తెరిపించడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల అభ్యున్నతి కోరుకునే పార్టీ అన్నారు. ఏమైనా ఉంటే రాజకీయంగా ఎదుర్కోవాలే తప్ప సియం అపాయింట్మెంట్ ఇవ్వలేదని రాద్ధాంతం చేయవద్దని సూచించారు. నియోజకవర్గ సమస్యలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలనే ఆకాంక్ష గుమ్మడి నరసయ్యకు ఉంటే ఎమ్మెల్యే కోరం కనకయ్య ద్వారా అపాయింట్మెంట్ ఇప్పించడం జరుగుతుందని, మాజీ ఎమ్మెల్యే నేరుగా వెళ్తే సియం ఎలా అపాయింట్మెంట్ ఇస్తారన్నారు. ఈ సమావేశంలో నాయకులు ఎట్టి హరికృష్ణ, అరేం కిరణ్, తాటి బిక్షం, ఆంజనేయులు, బండి ఆనంద్, పాయం స్వాతి, కల్తీ పద్మ, దనసరి స్రవంతి, పలువురు నాయకులు పాల్గొన్నారు.



# అక్రమంగా జామాయిల్ నరికించారు మాకు న్యాయం చేయండి

**టేకులపల్లి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:**

గిరిజన నాయకులను అడ్డు పెట్టుకొని అక్రమంగా జామాయిల్ తోట నరికించిన కాంగ్రెస్ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు ఏలూరి కోటేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు కొమరం చిట్టిబాబులు బెదిరిస్తున్నట్లు బాధితుడు మద్దిపాటి వెంకటేశ్వర్లు ఆయన కుమారుడు రవికుమార్లు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం టేకులపల్లి మండల కేంద్రం ప్రెస్ క్లబ్లో టేకులపల్లి మండలం సంపత్నగర్ గ్రామానికి చెందిన మద్దిపాట్టి వెంకటేశ్వరరావు, రవికుమార్లు ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ టేకులపల్లి మండలం ఉమ్మడి గంగారం గ్రామ పంచాయితీ పరిధి సంపత్నగర్ గ్రామంలో గత 60సంవత్సరాలుగా సర్వే నెంబర్ 303/2/84లో 20ఎకరాల సాగు భూమి నా పేరుతో పట్టా ఉంది. అప్పటి నుంచి పంటలను పండిస్తు జీవనం సాగిస్తున్నాను. నా యొక్క వయస్సు రీత్యా గత కొన్ని సంవత్సరాల క్రితం జామాయిల్ తోట వేసుకున్నాను. ఇట్టి జామాయిల్ తోట మొదటి పంటను గత మూడు సంవత్సరాల క్రితం కోపించాను, రెండో కోత కోసం బేరగాళ్లను చూసే క్రమంలో చింతోనీ చెలాక గ్రామానికి చెందిన కాంగ్రెస్ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఏలూరి కోటేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు కొమరం చిట్టిబాబు ఈనెల 21వ తారీఖున 20 మంది కూలీలు పెట్టి నా జమాయిల్ తోటను నరికించి రెండు ట్రాక్టర్లతో తరలిస్తుండగా మేము వెళ్లి అడ్డుకోగ తరలిస్తున్న వ్యాపారి శంకర్ ఫోన్లో మాట్లాడుతూ గత సంవత్సరం క్రితం ఏలూరి కోటేశ్వరరావు 5 లక్షలకు ఈ తోటను అమ్మినట్లు తెలిపాడు. దీనిపై చిట్టి బాబుకు ఫోన్ చేయగా మీపై ఎస్సీ, ఎస్టి కేసు పెడతామని మీరు ఊర్లో నుండి ఎలా బయటకు వెళ్తారో అంతు చూస్తామని బెదిరించారు. మీ భూములు ఏజెన్సీ ఏరియా1/70 యాక్ట్ లో ఉన్నాయని మిమ్మల్ని చంపినా దిక్కు లేదని మాకు మంత్రులు అండదండలు ఉన్నాయని బెదిరించాడు అని అన్నారు. వారిపై బోడు పోలీస్ స్టేషన్లో 22వ తారీకు కేసు పెట్టిన పోలీసులు పట్టించుకోలేదని 24వ తేదీన సాయంత్రం కేసు నమోదు చేశారు. జమయిల్ తోట అక్రమంగా నరికించిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని, దీనిపై ఉన్నతాధికారులు దృష్టి సారించి న్యాయం చేయాలని కోరారు.






## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# ఇల్లందు మెయిన్ రోడ్ శివాలయంలో మహాశివరాత్రి ఉత్సవాలు

**ఇల్లందు టౌన్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:**



1940లో కాశీ నుండి దమ్మిలాల్ కుటుంబీకులు తీసుకువచ్చిన పవిత్ర శివలింగాన్ని ఇల్లందు మెయిన్ రోడ్ శివాలయంలో ప్రతిష్టించారు. ఈ ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా జగదాంబ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నారు. భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. కీర్తిశేషులు నత్తులాల్ దమ్మిలాల్ ఆధ్వర్యంలో శివలింగ ప్రతిష్టాపన అనంతరం జగదాంబ అమ్మవారి, ఆంజనేయ స్వామి, కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయాలు అభివృద్ధి చేశారు. అప్పటి నుండి ప్రతి మహాశివరాత్రి రోజున స్వామివారి కళ్యాణం, ఊరేగింపు ఆనవాయితీగా కొనసాగుతోంది. 1885లో బొగ్గు గనుల ప్రారంభంతో దమ్మిలాల్ కుటుంబం ఉత్తర భారతం నుండి ఇల్లందుకు వలస వచ్చింది. నత్తులాల్ వారసుడైన సత్తులాల్ దమ్మిలాల్ కుటుంబ సభ్యులు అనువంశిక ధర్మకర్తలుగా ఆలయ అభివృద్ధిలో పాలుపంచుకుంటున్నారు. ప్రస్తుతం నరేష్ కుమార్, నీరజ్ కుమార్, ఆనంద్ కుమార్ ఆలయ అభివృద్ధిని పర్యవేక్షిస్తున్నారు. ప్రధాన అర్చకులు నాగభూషణం, రాజు పండిట్లతో పాటు కమిటీ సభ్యులు నీలం శ్రీరాములు రెడ్డి, జడల వీరేశం, వేణుగోపాల్ తదితరులు పూజా కార్యక్రమాల నిర్వహణలో భాగస్వాములు. మహాశివరాత్రి పర్వదినంలో భక్తులు విరివిగా హాజరై స్వామివారి ఆశీస్సులు పొందాలని ఆలయ ధర్మకర్తలు కోరుతున్నారు.

# సాహితీ కాలేజీలో ఘనంగా ఫేర్ వెల్ డే వేడుకలు

**ఇల్లందు అర్బన్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:**



పట్టణంలోని సాహితి కళాశాలలో మంగళవారం ఫేర్ వెల్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అంబరాన్ని అంటాయి. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఇల్లందు డిఎస్పి ఎన్. చంద్రభాను మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో మెలుగుతూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు తమ పిల్లలు పట్ల ఎన్నో ఆశలు పెట్టుకుంటారని, విద్యార్థులు వారి తల్లిదండ్రులను దృష్టిలో ఉంచుకొని ముందుడుగు వేయాలని కొంత భావోద్వేగానికి గురయ్యారు. సివిల్స్ వైపు దృష్టి పెట్టమని సూచించారు. ఇల్లందు మున్సిపల్ కమిషనర్ సిహెచ్ .శ్రీకాంత్ మాట్లాడుతూ సమయం అందరికీ ఒకేలా ఉంటుందని, విద్యార్థులు ముఖ్యంగా సమయం వృధా చేయకుండా చదువుపై దృష్టి పెట్టాలని సూచించారు. ఇల్లందు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఎస్. రామలింగేశ్వర రావు మాట్లాడుతూ విద్యార్థులు మంచిగా చదివి, పరీక్ష సెంటర్ కు ముందుగానే చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు ఎం సి.నాగిరెడ్డి, జె ఎస్ వి. సుధాకర్, ఎం. శ్రీనివాస్, కళాశాల ప్రిన్సిపాల్ గుజ్జర్లపూడి రాంబాబు, అధ్యాపక, అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.



## వాలీబాల్ పోటీలు ప్రారంభించిన మెచ్చా

**దమ్మపేట, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త:**

మండలంలోని దిబ్బగూడెంలో ఏర్పాటు చేసిన గ్రామ స్థాయి వాలీబాల్ పోటీలను నియోజకవర్గ బిఆర్ఎస్ ఇంచార్జి., మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు మంగళవారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. క్రీడాకారులను పరిచయం చేసుకున్న మెచ్చా మాట్లాడుతూ ఎండలు విపరీతంగా ఉన్న నేపథ్యంలో తగు జాగ్రత్తలు తీసుకొంని పోటీలను నిర్వహించుకోవాలని అన్నారు. క్రీడలు యువతకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని ఆరోగ్య కరవాతావరణంలో పోటీలు జరుపుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దారా యుగంధర్, అంకత ఉమామహేశ్వరరావు, కునుసోత్ చిట్టిబాబు, వెంకమ్మ, నాగేంద్ర, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.



## తునికాకు మోడెం సకాలంలో కొట్టించాలి

### - సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి ముద్దా భిక్షం

**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 25 :**

తునికాకు మోడెంను సకాలంలో కొట్టించాలని, తునికాకు యూనిట్లకు వేలంపాట నిర్వహించిగానీ, ప్రభుత్వమే నిర్వహించడం ద్వారా గానీ తునికాకు సీజన్‌ను ప్రారంభించాలని సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ (ప్రజాపంథా) జిల్లా కార్యదర్శి ముద్దా భిక్షం అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు డివిజనల్ ఫారెస్ట్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ పుల్లారావుకు వినతిపత్రం అందజేసి విలేకరులతో మాట్లాడారు. పినపాక ఏజెన్సీలో గిరిజన, గిరిజనేతర పేదలకు తునికాకు సీజన్ ఎంతో ఉపాధి లాగా ఉపయోగపడుతుందన్నారు. ఏజెన్సీలో సహజమైన అటవీ ఆదాయ వనరు అని ప్రభుత్వం సకాలంలో యూనిట్లకు వేలంపాటలు నిర్వహించి సీజన్ ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలన్నారు. 50ఆకుల కట్టకు రూ.5 నిర్ణయించాలని, గత బోనస్ బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి ఆర్.మధుసూదన్‌రెడ్డి, మిట్టపల్లి రాజేందర్, ఎం.సతీష్ పాల్గొన్నారు.



## ఏఐఎస్ఎఫ్ టాలెంట్‌టెస్ట్

**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 25 :**

మణుగూరు జడ్పీ కోఎడ్యుకేషన్ హైస్కూలులో మంగళవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మండలస్థాయి టాలెంట్‌టెస్ట్ నిర్వహించారు. మణుగూరు పట్టణ సీపీఐ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్ టెన్త్‌క్లాస్ టాలెంట్‌టెస్ట్ పేపర్‌ను విడుదల చేసి విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల్లో పోటీతత్వంతో పాటు సృజనాత్మకతను వెలికితీసేందుకు ప్రతియేటా ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో టాలెంట్‌టెస్ట్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి అజిత్, పవన్‌సాయి, నాగేంద్రబాబు, జీవీ, రాయల భిక్షం, వజ్జా వెంకటేశ్వర్లు, రామరాజు తదితరులు పాల్గొన్నారు.



## లారీలకు బొగ్గులోడింగ్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలి

### - పినపాక ఎమ్మెల్యే పాయంకు లారీఓనర్స్ అసోసియేషన్ నాయకుల వినతి

**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 25 :**

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో లారీలకు బొగ్గులోడింగ్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ మణుగూరు లారీఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును కలిసి వినతిపత్రం అందజేశారు. మణుగూరు లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏర్పడి సుమారు 21ఏళ్లు అవుతుందని, మొదట్లో 780లారీలు, 425మంది ఓనర్లు ఉన్నారని, ప్రస్తుతం 231 మంది ఓనర్లు, 380లారీలు ఉన్నాయని, లారీలకు బొగ్గులోడింగ్ పూర్తిగా తగ్గించడంతో అనేక రకాల ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, ప్రతిరోజు 2500 టన్నుల నుంచి 3500 టన్నుల వరకు లారీలకు బొగ్గు లోడింగ్ ఇచ్చే అవకాశం కల్పించాలని ఎమ్మెల్యే పాయంను కోరినట్లు, తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే పాయం సింగరేణి అధికారులతో ఫోన్లో మాట్లాడి లారీలకు బొగ్గులోడింగ్ పెంచాలని సూచించినట్లు, సింగరేణి ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించేలా కృషిచేస్తానని హామీనిచ్చారని లారీఓనర్స్ అసోసియేషన్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు ఎం.బాలసత్యనారాయణ, సెక్రెటరీ మేరెడ్డి సురేందర్‌రెడ్డి, ట్రెజరర్ జయ్‌పాల్‌రెడ్డి, ఉపాధ్యక్షులు ఎం.నాగేశ్వరరావు, రాము తదితరులు పాల్గొన్నారు.



## పినపాక ఎమ్మెల్యే పాయంను కలిసిన రాయిపాడు వాసులు

**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 25 :**

పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును మంగళవారం మణుగూరులోని తన స్వగృహంలో ఆళ్లపల్లి మండలం రాయిపాడు గ్రామానికి చెందిన ప్రజలు కలిసి పలు సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఎండగట్ల పాపారావు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## శివపార్వతుల కళ్యాణ మహోత్సవానికి ఆహ్వానం

**అశ్వాపురం, ప్రభాతవార్త, ఫిబ్రవరి 25:**

మణుగూరులోని ఎమ్మెల్యే నివాసంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ను మర్యాదపూర్వకంగా కలిసి ఈనెల 26 వ తారీఖున అశ్వాపురం లో శ్రీ శ్రీ శ్రీ గోవిందమాంబ సమేత శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి సహిత శ్రీ భవాని శంకరస్వామి దేవాలయంలో జరగబోయే వీరబ్రహ్మేంద్రస్వామి మరియు శివపార్వతుల కళ్యాణ మహోత్సవానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుని ఆహ్వానించిన ఆలయ కమిటీ సభ్యులు ఐలాపురం శంకరాచారి,రాగి వెంకటాచారి, వలబోజు మురళీకృష్ణ,బైరోజు బ్రహ్మాచారి, ఐలాపురం రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.






## ఉచితంగా చికెన్ ,గుడ్లు పంపిణీ

**దమ్మపేట,ఏజెన్సీ, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :**

కోళ్లకు బర్డ్ ఫ్లూ సోకుతున్న నేపథ్యంలో చిక్ న్ ,గుడ్లు ఉడికించి తినడం వల్ల బర్డ్ ఫ్లూ పట్ల ప్రజలలో అపోహను తొలగించేందుకు దమ్మపేట బిస్మిల్లా చికెన్ షాప్ వద్ద యాంకఫ్ చికెన్ కంపెనీ ఆధ్వర్యంలో చికెన్, బాయిల్ చేసిన గుడ్లు లను ఫ్రీగా పంపిణీ చేసింది. దీనితో చికెన్ ప్రియులు భారీగా అక్కడికి చేరుకుని చికెన్ వంటకాలు తినేందుకు బారులు తీరారు.



## తునికాకు సేకరణ చర్యలు చేపట్టాలి

**అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త:**



తునికాకు సేకరణ పనులు ప్రభుత్వం చేపట్టి మోడెం నరికించే పనులు ప్రారంభించాలని, తునికాకు 50 ఆకుల కట్టకు రూ.5 ఇవ్వాలని సిపిఐఎంఎల్ మాస్‌లైన్ ప్రజాపంథా డివిజన్ కార్యదర్శి గోగినేపల్లి ప్రభాకర్ డిమాండ్ చేశారు. మంగళవారం మాస్‌లైన్, అఖిల భారత ఐక్య రైతు సంఘం, అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం, ప్రగతిశీల మహిళ సంఘాల ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయంలో, అటవీశాఖ కార్యాలయంలో వినతిపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా అమర్లపూడి మాట్లాడుతూ రాష్ట్రంలోని అటవీ ప్రాంతాల అంతటా తునికాకు సేకరణ చర్యలు ప్రభుత్వం చేపట్టాలని, తునికాకు యూనిట్‌లను వేలంపాటలు నిర్వహించాలని, గత బోనస్ బకాయిలు వెంటనే చెల్లించాలని, భీమా సౌకర్యం కల్పించాలని, కల్లాల్లో జరిగే పనులకు గతం మీద 25శాతం అదనంగా రేట్లు పెంచాలని, ఏజెన్సీ ప్రాంత అభివృద్ధికి ఉపాధికి బిడి పరిశ్రమలు ఏర్పాటు చేయాలని, దానికి అనుబంధంగా గోదాములు నిర్మించాలని కోరారు. సహజమైన ఆదాయ వనరు అయిన తునికాకు సేకరణ వేసవిలో పేదలకు, ఆదివాసీలకు ఉపాధి కలుగుతుందని అన్నారు.కావున వెంటనే ప్రభుత్వం తునికాకు సేకరణ పనులు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాసం బుచ్చిరాజు, బాడిస లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు జ్యోతిరావుపూలే విద్యార్థి

**అశ్వారావుపేట అర్బన్, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త:**

స్థానిక జ్యోతిరావుపూలే బాలుర గురుకుల పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న అశోక్‌కుమార్ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక కావడం జరిగింది. ఈ మేరకు సోమవారం ప్రిన్సిపాల్ రేణుక రాణి ఎంపిక కాబడిన ప్రశంశాపత్రాన్ని సదరు విద్యార్థికి అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పాఠశాలకు చెందిన అశోక్ మండల స్థాయి నుండి జిల్లా స్థాయి, జిల్లా స్థాయి నుండి రాష్ట్ర స్థాయికి వెళ్ళడానికి ఎంతో కృషిచేయడం జరిగిందన్నారు. ఇందుకు తనవంతు పాత్ర పోషించిన పిఇటి వసంత్ చేసిన కృషి కూడా ఉందని అన్నారు. రాష్ట్ర స్థాయిలో కూడా అశోక్ మంచి ప్రతిభ కనబర్చి పాఠశాలకుమంచి పేరు తీసుకు రావాలని కోరారు.



# ఉమ్మడి ఖమ్మం వరంగల్ జిల్లాల టోర్నమెంట్

## పోలంపల్లి యూత్ ఆధ్వర్యంలో వాలీబాల్ పోటీలు

కారేపల్లి ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

మహాశివరాత్రి వీరభద్ర స్వామి పండుగ సందర్భంగా పోలంపల్లి యూత్ ఆధ్వర్యంలో ఉమ్మడి ఖమ్మం వరంగల్ జిల్లాల వాలీబాల్ టోర్నమెంట్ పోలంపల్లి యూత్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 28నుండి మూడు రోజులపాటు నిర్వహిస్తున్నట్లు నిర్వాహక కమిటీ తెలిపారు. మండల కేంద్రమైన కారేపల్లి లో మంగళవారం క్రీడలకు సంబంధించి కరపత్రాన్ని కమిటీ సభ్యులు విడుదల చేశారు. ఈ సందర్భంగా శివరాం మాట్లాడుతూ ఫిబ్రవరి 28న మార్చి ఒకటి రెండు తేదీలలో వాలీబాల్ పోటీలు



నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొదటి బహుమతి 20 వేలు రెండవ బహుమతి 16 వేలు మూడవ బహుమతి 12 వేలు నాలుగవ బహుమతి 10 వేలు ఐదవ బహుమతి 8 వేలు ఆరవ బహుమతి 6 వేల రూపాయలు గెలుపొందిన జట్లకు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఏ గ్రామానికి చెందిన క్రీడాకారుడు ఆ యొక్క గ్రామ టీం లోని ఆడాలని ప్రతి క్రీడాకారుడు ఆధార్ కార్డు ఆధార్ కార్డు సమర్పించాల్సి ఉంటుందన్నారు. ఎంట్రీ ఫీజు 500 రూపాయలు చెల్లించాలని రెండు రోజుల ముందే కమిటీతో సంప్రదించాల్సి ఉంటుందన్నారు. క్రీడలో తుది నిర్ణయం ఎంపైర్ది ఉంటుందని తెలిపారు. ఈ టోర్నమెంట్ కు సంబంధించి శివరాం(7396752332) పృద్వి(8688813107) నెంబర్లకు సంప్రదించ వచ్చు అని తెలిపారు. ఈ అవకాశాన్ని ఉమ్మడి ఖమ్మం వరంగల్ జిల్లాల క్రీడాకారులు వినియోగిం చుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో పూనం శివరాం జబ్బ శివరాం జబ్బ పృథ్వీరాజ్ వాగబోయిన రాజు ఈసం ప్రవీణ్ మూతి వివేక్ మీసం వేణు జబ్బా మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

## మర్రిగూడెంలో వైభవంగా శంకుస్థాపన మహోత్సవం

కామేపల్లి, ప్రభాతవార్త:

కామేపల్లి మండలం కెప్టెన్‌బంజర పంచాయితీ పరిధిలోని మర్రిగూడెం గ్రామంలో ఆంజనేయ స్వామి, ముత్యాలమ్మ తల్లి, నాభిశిల విగ్రహాల శంకుస్థాపన కార్యక్రమంను సోమవారం వైభవంగా నిర్వహించారు. నిర్వహక కమిటి, భక్తులు, గ్రామస్తులు సమిష్టిగా సాంప్రదాయ బద్ధంగా అత్యంత భక్తి శ్రద్ధలతోవిగ్రహ ప్రతిష్ట శంకుస్థాపన కార్యక్రమంను నిర్వహించడం జరిగింది. కోలాహలంగా పండుగ వాతావరణంలో నిర్వహించిన కార్యక్రమంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రాంరెడ్డి గోపాల్‌రెడ్డి అతిధులుగా హాజరై పూజలు నిర్వహించారు. వారిని ఉత్సవ కమిటి సభ్యులు సాంప్రదాయ బద్దంగా శాలువాకప్పి సత్కరించారు. తొలుత పూజలు నిర్వహించారు. దీంతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి, మాజీ ఎంపిటిసి నల్లమోతు లక్ష్మయ్య, టిడిపి జిల్లా నాయకులు తోటకూరి



శివయ్య, మర్రిగూడెం కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు దేవెండ్ల నాగేశ్వరరావు, మండల నాయకులు దేవెండ్ల రామకృష్ణ, బిఆర్ఎస్ మండల నేతలు అంతోటి అచ్చయ్య, మల్లెంపాటి శ్రీనివాసరావు, కాట్రాల రాంబాబు, గ్రామస్తులు కిలారు భద్రయ్య, రాయల రామకోటి, అయోధ్య, నిర్వాహక కమిటీ సభ్యులు, గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## స్నానాల లక్ష్మీపురం జాతరకు పోలీస్ భారీ బందోబస్తు: సిఐ సాగర్

వైరా,ఫిబ్రవరి25,ప్రభాతవార్త:

వైరా మండలంలోని స్నానాల లక్ష్మీపురం గ్రామంలో పురాతనమైన శ్రీరామలింగేశ్వరస్వామి దేవాలయం వద్ద శివరాత్రి పర్వదిన సందర్భంగా జరిగే జాతరలో భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని వైరా సునావత్ సిఐ సాగర్ తెలిపారు. అంతేకాకుండా జాతరకు ప్రజలు తీసుకొచ్చే వాహనాలు వలన ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా ముందస్తు ప్రత్యేక ప్రణాళిక రూపొందించామని స్పష్టం చేశారు. జాతరలో ట్రాఫిక్ నియంత్రణ ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాలతో వైరా ఏసిపి రెహమాన్ పర్యవేక్షణలో ట్రాఫిక్ నియంత్రణ చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. లక్ష్మీపురం జాతరకు సంబంధించిన పార్కింగ్ వివరాలను వెల్లడించారు. వైరా పట్టణం నుంచి వచ్చే వాహనాలు సాయిబాబా ఆలయం ప్రక్క నుంచి కుడివైపుగా గండగలపాడు గ్రామం మీదుగా స్నానాల లక్ష్మీపురం గ్రామంలో ఏరానపటు చేసిన పార్కింగ్ స్థలంలో వాహనాలు పార్కింగ్ చేయాలని ముసలిమడుగు గ్రామం వైపు నుంచి వచ్చే వాహనాలు స్నానాల లక్ష్మీపురం ముసలిమడుగు క్రాస్ రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన పార్కింగ్ స్థలంలో వాహనాలు పార్కింగ్ చేయాలని ముసలిమడుగు గ్రామం వైపు నుంచి వచ్చే వాహనాలు స్నానాల లక్ష్మీపురం, ముసలిమడుగు క్రాస్ రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన పార్కింగ్‌లో వాహనాలు పార్కింగ్ చేయాలని మలివైపు నుంచి వచ్చే వాహనాలు కెజి సిరిపురం మీదుగా లక్ష్మీపురం వచ్చి వాహనాలు కేటాయించిన స్థలంలో పార్కింగ్ చేసుకోవాలని తెలిపారు. భక్తుల సౌకర్యం, దృశ్య జాతరకు వచ్చే వాహనాలు వైరా, తల్లాడ నుంచి దారి ఒకటి ఉంటుందని అన్ని వాహనాలు సాయిబాబా ఆలయం వైపు నుంచి జాతర వైపుకు వెళ్లాలని, పార్కింగ్ స్థలాల నుంచి బయటకు వెళ్లటకు స్నానాల లక్ష్మీపురం నుంచి కొత్తఆ వేయబడిన రోడ్డు మార్గాన ఉపయోగించుకోవాలని అన్నారు. వెహికిల్




పాసెస్ ఉన్నవారు డ్యూటీలో ఉన్న పోలీస్ వారికి పాసెస్ చూపించి వారికి కేటాయించిన పార్కింగ్ స్థలంలో పార్కింగ్ చేసుకోవాలని అన్నారు. ఎక్కడైనా ట్రాఫిక్ అంతరాయం లేదా ఏదైనా అత్యవసర పరిస్థితి కలిగినట్లయితే వెంటనే పోలీస్ కంట్రోల్ రూమ్8 8712659149, ఎస్‌హెచ్‌వో వైరా 8712659148, సిఐ వైరా 8712659147 నెంబర్లకు సమాచారం అందించాలని తెలలిపారు.

## నేత్రదానం

వైరా,ఫిబ్రవరి25,ప్రభాతవార్త:

వైరా మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డులో నివాసం ఉంటున్న సీనియర్ సిటిజన్ మిట్టపల్లి కుమారస్వామి అనారోగ్యంతో సోమవారం సాయంత్రం మృతి చెందారు. అతని నేత్రాలను ఖమ్మం నేత్రనిధికి దానం చేసేందుకు వారి భార్య మిట్టపల్లి వరలక్షినమ కుమారుడు సుదర్శన్‌కుమార్ బంధువులు గజ్జల కృష్ణమూర్తి, మైలవరపు సుభాషిని ఖమ్మం నేత్రనిధికి కుమార్‌స్వామి నేత్రాలను ఇచ్చేందుకు ముందుకు వచ్చారు. వైరా లయన్స్‌క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు ప్రోత్సాహంతో వారు అంగీకరించారు. దీంతో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఖమ్మం నేత్రనిధి వారు నేత్రాలను సేకరించారు. నేత్రదానంకు సహకరించినందుకు కుటుంబ సభ్యులను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో వనమా మల్లికార్జున్‌రావు, మిట్టపల్లి కిరణ్‌కుమార్, గజ్జల కృష్ణమూర్తి, రాయపూడి వెంకటేష్, కుటుంబ సభ్యులు



తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

వైరా, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:

వరంగల్ ఖమ్మం నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం మంగళవారం సాయంత్రం ముగిసింది. మండలంలో గత 15 రోజులుగా వివిధ పార్టీల అభ్యర్థులు ముమ్మర ప్రచారం చేశారు. ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. విద్యా సంస్థల్లో ఉపాధ్యాయులతో సమావేశాలను ఏర్పాటు చేసి వారి సమస్యలను తెలుసుకొని గెలిపిస్తే తప్పనిసరిగా పరిష్కరిస్తామని పేర్కొన్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## శివ కళ్యాణానికి ముస్తాబైన శివాలయం

కారేపల్లి, ఫిబ్రవరి 25ప్రభాతవార్త



సింగరేణి మండల పరిధిలోని గేటు కారేపల్లి గ్రామంలో బుగ్గ వాగు సమీపమున గల ఉమా సమేత రామలింగేశ్వర స్వామి దేవాలయము బుధవారం శివరాత్రి పర్వదినం సందర్భంగా జరుగు శివపార్వతుల కళ్యాణానికి ముస్తాబు అయింది. కళ్యాణ ఏర్పాట్ల గూర్చి ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త పరసపట్టాభిరామారావు, ఈవో, కే. వేణుగోపాలాచార్యులు మంగళవారం మాట్లాడుతూ ఎంతో పురాతనమైన గేటు కారేపల్లి శివాలయంలో ప్రతి సంవత్సరం శివపార్వతుల కళ్యాణం ఎంతో అంగరంగ వైభవంగా జరుగుతుందన్నారు. ఈ కళ్యాణానికి మండల పరిధిలోని పలు గ్రామాలు, గార్ల, డోర్నకల్, కామేపల్లి, ఇల్లందు మండలాల నుంచి అధిక సంఖ్యలో భక్తుల హాజరవుతారని వారన్నారు. శివరాత్రి రోజు ఎవరైనా మైల స్నానాలు తీర్చుకునే భక్తులు ఉంటే వారి కార్యక్రమాలు నిర్వహించుటకు ప్రత్యేక పూజారులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని. కళ్యాణం అనంతరం మరుసటి రోజు స్వామివారిని గేటుకారేపల్లి, దుబ్బ తండా గ్రామపంచాయతీ పురవీధుల్లో ఎంతో భక్తిశ్రద్ధలతో ఊరేగింపు నిర్వహించబడనని పేర్కొన్నారు. స్వామివారి కల్యాణానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని వారు తెలిపారు.

## రైల్వే గేటు తో ప్రజల ఇక్కట్లు

### వాహనదారులకు విద్యార్థులకు తప్పని తిప్పలు

### ప్లై ఓవర్ ఏర్పాటు పరిష్కార మార్గం!



కారేపల్లి ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

కారేపల్లి మాదారం ప్రధాన రహదారి మార్గంలో కారేపల్లి సమీపంలో గల రైల్వే గేటు తరచుగా మూసివేసి ఉండటంతో వాహనదారులకు విద్యార్థులకు ప్రతినిత్యం ఇబ్బందికారంగా మారింది పాఠశాలలకు కళాశాలలకు వెళ్లే విద్యార్థులు ఉదయం సమయంలో ఈ మార్గంలో వస్తే గేటు వేసి ఉండటం ఆలస్యంగా వెళుతుండడం నిత్య కృత్యంగా మారింది ఇకపోతే మాదారం ఖమ్మం మధ్య నడిచే బస్ సర్వీసులు గేటు వల్ల ఆలస్యంగా రాకపోకలు సాగిస్తూ ఉంటాయి డోర్నకల్ కొత్తగూడెం ప్రధాన రైల్వే మార్గం కావడంతో గూడ్స్ రైలు అధికంగా నడుస్తుండడంతోపాటు ప్యాసింజర్ ఎక్స్ప్రెస్ కూడా తిరుగుతూ ఉంటాయి ఇక రైల్వే నిబంధనల ప్రకారం సిగ్నల్ వ్యవస్థ కనుగుణంగా రైల్వే గేట్లు వెయ్యడం పరిపాటయింది ఈ మార్గం ద్వారానే ప్రతినిత్యం ఖమ్మం మహబూబాబాద్ పట్టణాలకు రైతులు తమ పండించిన పంటలను మార్కెట్కు తీసుకెళ్తూ ఉంటారు ప్రజా అవసరాలను రైల్వే శాఖ అధికారులు గుర్తించి రైల్వే గేటు సమస్య పరిష్కరించేందుకు ప్లై ఓవర్ నిర్మాణం ఒక్కటే మార్గంలో కనిపెడుతుంది ఇప్పటికైనా రైలు అధికారులు స్థానిక ప్రజల సమస్యలను గుర్తించి అండర్ బ్రిడ్జి లేక ప్లైఓవర్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది

# సాయిస్ఫూర్తి కళాశాల, యస్ఆర్ యూనివర్సిటీ మధ్య ఒప్పందం...

## - ప్రిన్సిపాల్ శేషా రత్నం కుమారి



*సత్తుపల్లి ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :*

సత్తుపల్లి మండలం బి గంగారం లోని సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల మరియు వరంగల్ హనుమకొండలో గల ప్రముఖ ప్రఖ్యాత యూనివర్సిటీ అయినటువంటి యస్ఆర్ యూనివర్సిటీతో అవగాహన ఒప్పందం కుదిరినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఊటుకూరి .శేషారత్నకుమారి తెలిపారు. యస్ఆర్ విశ్వవిద్యాలయం నుంచి వచ్చిన డాక్టర్ పి. ప్రవీణ్ కుమార్, డాక్టర్ షేక్. మహమ్మద్ గార్లు యూనివర్సిటీ ప్రతినిధులు మధ్య అవగాహన ఒప్పంద పత్రాలు సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల కాన్ఫరెన్స్ హాల్ నందు మంగళవారం మార్చుకోవడం జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి డాక్టర్:వూటుకూరి.శేషారత్నకుమారి మాట్లాడుతూ ఈ ఒప్పందం వల్ల ఇరు కళాశాలలకు ఎంతో ఉపయోగముగా ఉంటుందన్నారు. విద్యార్థినీ, విద్యార్థులు పేపర్ ప్రజెంటేషన్( పి పి టి )పరిశోధన పేపర్స్, పేపర్ పబ్లికేషన్స్, టెక్నికల్ విద్యా నైపుణ్యాలు మరియు పి హెచ్ డి( పీహెచ్డీ )లు చేయుటలోనూ టెక్నికల్ విద్యానైపుణ్యాలను పరస్పరం సమిష్టి అవగాహనతో పెంపొందించుకోవటం వంటి అనేక విషయాలు (సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల మరియు యస్ఆర్ యూనివర్సిటీ) రెండు(2)కళాశాలలు ఉపయోగించుకొనునట్లు ప్రిన్సిపాల్ శేషా రత్నకుమారి తెలిపారు. కళాశాల సెక్రటరీ అండ్ కస్పాండెంట్ శ్రీ దాసరి.ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థినీ,విద్యార్థులతో పాటు ఫ్యాకల్టీ మెంబర్స్ కూడా తమ విద్యా నైపుణ్యాలు, తమ బోధనా నైపుణ్యాలను పెంపొందించుకొనుటకు సరైన అవగాహనతో ఇరుకళాశాలలకు అవకాశం ఉంటుందని ఇటువంటి ఎంఓయూ ఒప్పందం లు ప్రముఖ యస్ఆర్ యూనివర్సిటీతో కుదుర్చుకోవటంతో పాటు ఆధునిక టెక్నాలజీలను వినియోగించుకోవడంతో తమ కళాశాల విద్య నైపుణ్యాలకు ఉపయోగం అని అన్నారు. యూనివర్సిటీ ప్రతినిధులు డాక్టర్ పి.ప్రవీణ్ కుమార్, డాక్టర్ షేక్.మహమ్మద్ గార్లు యస్ఆర్ విశ్వవిద్యాలయం విద్యను ఆధునిక విద్యా నైపుణ్యంతో పాటు,తమ పాఠ్యాంశాలు విద్యార్థులకు వాస్తవ ప్రపంచం యొక్క అనుభవాన్ని అందిస్తాయ న్నారు. సుసంపన్నమైన,వినూత్నమైన అభ్యాసాలతో ఇక్కడ అందించే ప్రతి కోర్సు వాస్తవ ప్రపంచ సవాళ్లకు సైద్ధాంతిక భావనలను అన్వయించడం మరియు ఆలోచనలను సులభతరం చేస్తుంది. డిసిప్లినరీ లెర్నింగ్ మా విద్యార్థులు బహుళ విషయాలపై జ్ఞానం మరియు దృక్పథాన్ని పొందేలా చేస్తుంది. యస్ఆర్ విశ్వవిద్యాలయం యొక్క ఇంజనీరింగ్,సైన్సెస్ ప్రపంచస్థాయి కార్యక్రమాలు విద్యార్థులను విస్తృత శ్రేణి నైపుణ్యాలతో సన్నద్ధం చేయడానికి, జీవితంలో విజయానికి వారిని సిద్ధం చేయడానికి రూపొందించబడ్డాయి అని వారన్నారు. ఈ సందర్భముగా జరిగిన కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త,విద్యాధికులు,హెటిరో ఫార్మాస్యూటికల్ కంపెనీ అధినేత,రాజ్యసభ సభ్యులు మరియు సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ డాక్టర్ బండి.పార్థసారథిరెడ్డి విపాసన ఎడ్యుకేషనల్ ట్రస్టీ బండి.అన్విద వర్చువల్ గా మాట్లాడుతూ ఈ ఒప్పందం వల్ల ఇరు కళాశాలలకు మరియు విద్యార్థినీ,విద్యార్థులకు ఎంతో ఉపయోగముగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కస్పాండెంట్ శ్రీ దాసరి.ప్రభాకర్ రెడ్డి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్:వూటుకూరి. శేషారత్నకుమారి సియస్ఈ విభాగాధిపతి డాక్టర్ షేక్.యాకూబ్ , ఈసిఈ విభాగాధిపతి డాక్టర్ పాముల.శేఖర్ బాబు , సియస్ యం విభాగాధిపతి డాక్టర్:తోటకూర.వీరన్న, మరియు అడబాల.శ్రీనివాసరావు గార్లు పాల్గొన్నారు.




# రిటైర్డ్ అయిన అంగన్వాడి హెల్పర్ దమయంతి

*సత్తుపల్లి ఫిబ్రవరి 25 ప్రభాత వార్త:*

సత్తుపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అయ్యగారు పేట అంగన్వాడి కేంద్రం టు హెల్పర్ వి దమయంతి మంగళవారం పదవి విరమణ పొందారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలో దమయంతి పదవి విరమణ కార్యక్రమాన్ని సూపర్వైజర్ మహాలక్ష్మి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా కార్యక్రమానికి ప్రాజెక్ట్ అధికారిని ఎన్ కనకదుర్గ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. దమయంతి హెల్పర్గా సుదీర్ఘకాలం అంగన్వాడీ కేంద్రంలో చిన్నారి పిల్లలకు చేసిన సేవలు గురించి ఈ సందర్భంగా పిఓ కనకదుర్గ కొనియాడారు. పదవి విరమణ చేసిన అంగన్వాడీ హెల్పర్ దమయంతిని సూపర్వైజర్ మహాలక్ష్మి ఆధ్వర్యంలో ప్రాజెక్ట్ అధికారిని కనకదుర్గ సూపర్వైజర్ లు రజిని, రమాదేవి, సుజాత, కమలా,లు ఆఫీస్ స్టాఫ్ వెంకటేశ్వరావు ప్రసాదు సందర్భంగా శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు రాధా స్వాతి శకుంతల రెహమతున్నిసా బేగం తదితరులు హాజరైన వారిలో ఉన్నారు.



# పూసుగూడెంలో సంత్ సేవాలాల్ జయంతి వారోత్సవం

*ములకలపల్లి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త:*



మండల పరిధిలోని పూసుగూడెంలో మంగళవారం శ్రీ సంత్ సేవాలాల్ జయంతి వారోత్సవాలను భూకా య్ శంకర్ నాయక్ అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భద్రాద్రి కొత్తగూడెం జిలా కలెక్టర్ జితేష్ వి పాటిల్, అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు తదితరులు హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని బంజరా ధర్మ గురువు బానోత్ భోజ్యా నాయక్, సాధువులు తేజావత్ రాములు నాయక్, సక్రాం నాయక్లు భోగ్ భండారో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ తన జీవిత చరిత్రను గురించి చెబుతూ బంజారా సమాజం చదువులో ముందుండాలని మొక్కలు నాటాలని, మద్యానికి బానిస అవకూడదని స్త్రీలను గౌరవించాలని, సేవాలాల్ ఆశయాలను ముందుకు తీసుకుపోవాలని సూచించారు. ఆస్తి పాస్తులు మనతో రావు మన విలువను పెంచవు విద్య మాత్రమే మన విలువలను పెంచుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ సుమ, ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్, ఎల్హెచ్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు రాజేష్ నాయక్, ఎల్ఐసి లాలు, తహశీల్దార్లు పుల్లారావు, కృష్ణ ప్రసాద్, జగదీశ్వరప్రసాద్, ఎంపిడిఓ రేవతి, ఎంఇఓ సత్యనారాయణ, ఆర్ఐ భద్రు, తులసీరామ్, భూక్యా నంద, గుగులోత్ దేవేందర్, శంకర్, మల్లేష్, శ్రీశైలం, వీరన్న, చందు, బోడ శ్రీను, అశోక్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



# హామీల అమలు ఇదేనా.....?

## - బిజెపి మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్

*లక్ష్మీదేవిపల్లి, ఫిబ్రవరి 25 - ప్రభాతవార్త:*



ఉపాధ్యాయ, ఉద్యోగుల యువత, పెన్షనర్ల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి అనుసరిస్తుందని లక్ష్మీదేవిపల్లి మండల బిజెపి అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్ విమర్శించారు. మంగళవారం ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... రాష్ట్రంలో విద్యార్థులకు ఫీజు రియంబర్స్, ఉద్యోగులకు రిటైర్మెంట్ బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత 14 ఏళ్ల పాలనలో ఏ వర్గ ప్రజలు కూడా సంతృప్తిగా లేరని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఉద్దేశపూర్వకంగానే నీరుగారుస్తున్నారే తప్ప ప్రజలకు న్యాయం చేసే దిశగా వ్యవహరించట్లేదని ఘాటుగా విమర్శించారు. పెండింగ్ డిఏలు, జిపిఎఫ్ బకాయిలు, మెడికల్ బిల్లులు తదితర బిల్లులు ఉద్యోగస్తులకు రొటీన్ గా వస్తున్న విషయమే కానీ వాటిని కూడా చెల్లించకపోవడం వల్ల ఉద్యోగస్తులకు, ఉపాధ్యాయులకు, కోట్లలో ప్రభుత్వం బాకీ పడ్డారని తెలిపారు. అనంతరం బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి సరోత్తమ్ రెడ్డి ప్రచారంలో భాగంగా కారుకొండ, సీతారాంపురం, రేగళ్ల, లక్ష్మీదేవిపల్లి తదితర ఏరియాలో సరోత్తమ్ రెడ్డి విజయాన్ని ఆకాంక్షిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రావు రాజేష్. రాము. నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# కుట్టు మిషన్ శిక్షణా కేంద్రాన్ని ప్రారంభించిన కల్పనా చౌదరి

*లక్ష్మీదేవిపల్లి, ఫిబ్రవరి 25 - ప్రభాతవార్త:*



కొల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో లక్ష్మిదేవిపల్లి మండలం రేగళ్లలో జరిగిన అదునాతన కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని కొల్లి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్పనా చౌదరి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవానికి మహిళలు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్పనా చౌదరి మాట్లాడుతూ... మహిళలు అన్ని రంగాలలో ముందు ఉండాలని అభివృద్ధి పథంలో వెళ్లాలని ఆర్థికంగా బలోపేతం చేస్తూ మహిళా సాధికరిత దిశగా అడుగులు వేయాలని అందుకు అన్ని రకాలుగా కొల్లి ఫౌండేషన్ సహకరిస్తుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా కో ఆర్డినేటర్ రూప్లానాయక్, ఖమ్మం జిల్లా ఇన్చార్జి మూడు సురేష్, బోబ్బల రమేష్, భూక్య కిషన్, కొల్లి ఫౌండేషన్ కుటుంబ సభ్యులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# సింగరేణిలో "పణి " సేవలు అమోఘం

## - ప్రాజెక్ట్ అధికారి నరసింహారావు

*సత్తుపల్లి ఫిబ్రవరి 25 ప్రభాత వార్త :*

సత్తుపల్లి మండలం కిష్టారం ఓపెన్ కాస్ట్ గని సైట్లో హెడ్ ఓవర్మెన్ గా విధులు నిర్వహిస్తూ మంగళవారం పదవి విరమణ చేస్తున్న కె వి ఎస్ పణి ప్రభాతు నుప్రాజెక్ట్ అధికారి ఎంఏ నరసింహారావు ఆధ్వర్యంలో సన్మానం చేయటం జరిగింది. పణి ప్రభాతు సింగరేణిలో 35 సంవత్సరాలు పాటు విధులు నిర్వహించి ఉత్పత్తి ఉత్పాదకత లాకు కృషి చేస్తూప్రమాద రహిత సేవలందించారని ప్రాజెక్టు అధికారి నరసింహారావు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ బుడగం రామకృష్ణ ప్రాజెక్ట్ ఇంజనీరు వీర ప్రసాదు అసిస్టెంట్ మేనేజర్ బాబు ఏఐటియుసి నాయకులు కిషోర్ ఐఎన్టియుసి నాయకులు బాలాజీ సంక్షేమ అధికారి విజయసందీప్ ఉద్యోగులు పలువురు హాజరైనవారిలో ఉన్నారు.



# రాజమల్ల కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీ, చైర్మన్

*సత్తుపల్లి ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :*



సత్తుపల్లి మండలం గంగారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచి విశ్రాంతి ఉపాధ్యాయుడు సొసైటీ డైరెక్టర్ రాచమల్ల కృష్ణమూర్తి ఇటీవల మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఖమ్మం కాంగ్రెస్ పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురామిరెడ్డి తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబులు మంగళవారం కృష్ణమూర్తి స్వగృహానికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఉపాధ్యాయుడిగా కృష్ణమూర్తి ఎంతోమందికి విద్యాబుద్ధులు నేర్పి గురువుగా నిలిచారని ఆయన మృతి గల కారణాలను కుమారులు దిలీప్ నవీన్ కుమార్ రామారావు (రాము) లను ఎంపీ రఘురామిరెడ్డి చైర్మన్ విజయబాబులు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కుటుంబీకులకు వారు ధైర్యం చెప్పారు. వారి వెంట మానస నాని మట్ట ప్రసాదు తదితరులు ఉన్నారు.

# నరసింహులగూడెం లిఫ్ట్ ఫేస్ 2 పనులు పూర్తి

## నేడు ఆయకట్టు గ్రామాలకి నీటి విడుద ల



కూసుమంచి, ఫిబ్రవరి 25 ( ప్రభాతవార్త వార్త) :

కూసుమంచి మండలంలోని పాలేరు రిజర్వాయర్ పరిధి నరసింహుల గూడెం లిఫ్ట్ ఫేస్ 2 విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ తో పాటుగా మోటారు మరమ్మతుల పనులను మంగళవారం పాలేరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఇంచార్జి భీమిరెడ్డి శ్రీనివాస రెడ్డి,యువజన కాంగ్రెస్ నాయకులు చెన్ను వెంకటరమణ పరిశీలించారు. రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి ఆదేశాల మేరకు నీటి పారుదల శాఖ డిఈ బాణాల రమేష్ రెడ్డి పర్యవేక్షణలో లిఫ్ట్ పునరుద్ధరణ పనుల్లో భాగంగా నూతన 500 కేవి విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ను అమర్చారు.బుధవారం మధ్యాహ్నం సమయంలోగా సంబంధిత పనులను పూర్తి చేసి,మోటార్ లను ఆన్ చేసి నీటిని విడుదల చేయనున్నట్లు రమేష్ రెడ్డి రైతులకి తెలిపారు.లిఫ్ట్ ద్వారా నీరు విడుదలైతే ఆయకట్టు పరిధిలోని కూసుమంచి,జీళ్ళచెర్వు,చేగొమ్మ,కిష్టాపురం గ్రామాలకి లబ్ధి చేకూరుతుంది.ఈ కార్యక్రమంలో డిఈ రత్నకుమారి,ఏఈ కోటేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు.

# తుంబూరిని కలిసిన కూసుమంచి జర్నలిస్టులు.



.కూసుమంచి, ఫిబ్రవరి 25 (ప్రభాతవార్త)

తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తుంబురు దయాకర్ రెడ్డిని కూసుమంచి మండల వర్కింగ్ జర్నలిస్టులు మర్యాదపూర్వకంగా కలిశారు. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. గడిచిన ఇరువై ఏళ్ళ నుంచి చాలా మంది జర్నలిస్టులు తమ వృత్తిని నమ్ముకుని జీవనం సాగిస్తున్నామని, గతంలో పాలించిన ఏ ప్రభుత్వం కూడా మా సమస్యలను పరిష్కరించలేదని తెలిపారు. సమాచార శాఖ మంత్రిగా స్థానిక ఎమ్మెల్యే గా ప్రాతినిధ్యం వహిస్తున్న సందర్భంగా జర్నలిస్టులతో అనేక సార్లు చర్చించిన మంత్రి తమ సమస్యలను పరిష్కరిస్తారనే ప్రగాఢ విశ్వాసం ఉందని జర్నలిస్టులు అశాభావం వ్యక్తం చేశారు. దీనికి స్పందించిన దయాకర్ రెడ్డి మాట్లాడుతూ కచ్చితంగా జర్నలిస్టులకు న్యాయం చేస్తామని, ఆ దిశగా అడుగులు పడుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి మండలం జర్నలిస్టులు పెండ్ర అంజయ్య, సారబుడ్ల గోవిందా రెడ్డి, కొండా శ్రీనివాస్ రావు, మాతంగి భార్గవ్, గరిణి నాగేశ్వరరావు, కొలికపొంగు సతీష్, ఇరుగు శ్రీనివాస్ రావు, జిల్లపల్లి వెంకటేశ్వర్లు, పోశం నాగార్జున, భూక్యా రాజేష్, రాయబారపు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలపై పార్లమెంట్‌లో బడ్జెట్ సమావేశాల్లో చర్చించండి



తల్లాడ, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

మండల పరిధిలోని కుర్నవల్లి గ్రామంలో తెలంగాణ రైతు సంఘం తల్లాడ మండల కమిటి ఆధ్వర్యంలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురామిరెడ్డిని కలిసి వ్యవసాయ సమస్యలపై చర్చించి, ఖమ్మంలో మిర్చ బోర్డు ఏర్పాటు చేయాలని, మిర్చిని మార్క్‌ఫెడ్ నాపెడ్ సంస్థల ద్వారా క్వింటాకు రూ. 25 వేలతో కొనుగోలు చేయాలని, వ్యవసాయానికి కేంద్ర బడ్జెట్లో అధిక నిధులు కేటాయించాలని, నూతన వ్యవసాయ చట్టాలను రద్దు చేయాలని తదితర సమస్యలపై పార్లమెంట్‌లో బడ్జెట్ సమావేశాల్లో చర్చించాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో కళ్యాణపు కృష్ణయ్య, నల్లమోతు మోహన్‌రావు, అయినాల రామలింగేశ్వరరావు, ఐలూరి రామిరెడ్డి, కట్టా దుర్గారావు, ఐలూరి సత్యనారాయణరెడ్డి, బొగ్గుల లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టీబీ వ్యాధిపై అవగాహన



తల్లాడ, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

ఖమ్మం జిల్లా క్షయ నిర్మూలన అధికారి డాక్టర్ సుబ్బారావు ఆదేశాల మేరకు మంగళవారం తల్లాడ పిహెచ్‌సి కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రత్న మనోహర్ సహకారంతో తల్లాడ పిహెచ్‌సి పరిధిలోగల రామచంద్రాపురం గ్రామ పంచాయితీలో టీబీ వ్యాధిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌సి హెల్త్ ఆఫీసర్ భాస్కర్, హెచ్‌ఎస్ పెద్ద పుల్లయ్య, ఎఎన్‌ఎం శ్రావణి, ఆశా కార్యకర్త విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## తగ్గుతున్న భూగర్భ నీటిమట్టం

నేడిగూడెం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:

ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. ఎండవేడిమికి భూగర్భ నీటిమట్టం రోజురోజుకు తగ్గుతుంది. ఇప్పటికే చెరువుల్లో బావుల్లో నీటిమట్టము తగ్గ తుంది. మంచినీటి ట్యాంకులు పూర్తిస్థాయిలో నిండనిపరిస్థితి నెలకొంది. ఏప్రిల్ మే మాసాల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగి భూగర్భ నీటిమట్టం మరింత తగ్గే తాగునీటి సమస్య ఏర్పడనుంది. అధికారులు తాగునీటి సమస్య పరిష్కారానికి ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు. గ్రామాల్లో ఇప్పుడిప్పుడే నీటి సమస్య తలెత్తుతుంది. ఫిబ్రవరి 1 నుంచి 10వ తేదీ వరకు అధికారులు గ్రామాల్లో ప్రత్యేక సర్వే చేపట్టారు.

## సర్వోత్తమ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ విస్తృత ప్రచారం

ఖమ్మం రూరల్ ప్రభాత వార్త :

నల్గొండ వరంగల్ ఖమ్మం జిల్లాల టీచర్స్ ఎమ్మెల్సి అభ్యర్థి భారతీయ జనతా పార్టీ (గిశిగిళీ) తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయుల సంఘం బలపరిచిన అభ్యర్థి పులి సర్వోత్తమ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ మంగళవారం పాలేరు నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు దేవకీ వాసుదేవ రావు,ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి నున్న రవికుమార్. పలు స్కూళ్లలో టీచర్స్ ని కలిసి వారిని మొదటి ప్రాధాన్యత



ఓటుని పులి సర్వోత్తమ రెడ్డి సీరియల్ నెంబర్ ఒకటో నెంబర్ పై 1 అంకె ఓటు వేసి వారిని బలపరిచి విజయానికి మీరంతా సహకరించాలని కోరడమైనది.ఈ ప్రచారం లో ఖమ్మం జిల్లా కార్యదర్శి హట్యా నాయక్, గడ్డం వెంకటేశ్వర్లు, గుండా ఉపేందర్ రెడ్డి బద్దం వెంకటరెడ్డి, మహేందర్ నాయక్, మల్లారెడ్డి మండల అధ్యక్షులు పుణ్యవతి దాసరి, వెంకటేశ్వర్లు రాములు. జనతా పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు




నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులు చేరాలని ప్రచారం



నేలకొండపల్లి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త:

రాభోయే విద్యా సంవత్సరంకు గాను నూతన అడ్మిషన్‌లు సేకరించేందుకు నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి ఆధ్వర్యంలో అధ్యాపకులు మంగళవారం నేలకొండపల్లి లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ సాంఘిక సంక్షేమశాఖ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల, గట్టుసింగారం, న్యూలక్ష్మీపురంలో గల కస్తూర్బా జూనియర్ కళాశాలను సందర్శించి, విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయా జూనియర్ కళాశాల నందు విద్యార్థులు, అధ్యాపకులతో జరిగిన సమావేశంలలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి మాట్లాడుతూ నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు విద్యార్థులు చేరటం వలన కలిగే సౌకర్యాలను, ప్రయోజనాలను వివరించి చెప్పారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పది ఎకరాల విస్తీర్ణంలో రూ.12 కోట్ల వ్యయంతో నేలకొండపల్లిలో ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాల నిర్మించబడిందని ఆమె చెప్పారు. తమ కళాశాలలో సుధీర్ఘ అనుభవం ఉన్న అధ్యాపక బృందం, కళాశాల ఆవరణ లోనే బాల,బాలికలకు వేర్వేరుగా వంద పడకల ఉచిత హాస్టల్ భవన వసతి, అత్యాధునిక కంప్యూటర్ ల్యాబ్, పోటీ పరీక్షల పై ఉచిత శిక్షణ తమ కళాశాల ప్రత్యేకతలుగా ఆమె విద్యార్థులకు చెప్పారు. నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులను చేర్పించాలని ఆమె కళాశాల అధ్యాపకులను, అధ్యాపకేతర బృందాన్ని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## రంగయ్య ఆశయాల సాధన కోసం ఉద్యమించాలి



నేలకొండపల్లి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త:

ప్రజా కళాకారుడు, సిపిఎం సీనియర్ నాయకుడు మార్తి రంగయ్య ఆశయాల సాధన కోసం ఉద్యమించాలని సిపిఎం జిల్లా నాయకుడు గుడవర్తి నాగేశ్వరరావు పిలుపు నిచ్చారు. సోమవారం రాత్రి గువ్వలగూడెం గ్రామం నందు గ్రామ సిపిఎంశాఖ ఆధ్వర్యంలో అమరజీవి మార్తి రంగయ్య 24వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. తొలుత స్వర్గీయ మార్తి రంగయ్య చిత్రపటంకు ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఎం నాయకులు దండా సూర్యనారాయణ, మార్తి కొండలరావు, గ్రామ సిపిఎంశాఖ కార్యదర్శి మార్తి సూర్యనారాయణ, పాల్గొన్నారు.

## మహాశివరాత్రికి ముస్తాబైన ఆలయం

మునగాల ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

మహాశివరాత్రి వేడుకలకు మునగాల చెరువుగట్టు శివాలయం దీపాలం కరణలతో ముస్తాబు చేసినట్లు దేవస్థానం కమిటీ చైర్మన్ వాస .శ్రీనివాస్ తెలిపారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయానికి చేరుకునే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. శివరాత్రి వేడుకల్లో భాగంగా కబడ్డీ పోటీలు నిర్వహించి ,విజేతలకు బహుమతులు ప్రధానం చేయనున్నట్లు తెలిపారు. బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

## జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

*కొత్తగూడెం కలెక్టరేట్, ఫిబ్రవరి 25 - ప్రభాతవార్త:*

ఈనెల 27న జరగనున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. మంగళవారం ఎమ్మెల్సీ ఎన్నికల ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు గాను మొత్తం 2022 మంది ఓటర్లు కాగా అందులో పురుషులు 1068 మంది, మహిళలు 954 మంది ఉన్నారని తెలిపారు. ఓటు హక్కు కలిగిన ఉపాధ్యాయులు అందరూ 100 శాతం తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. 23 మండలాలకు గాను పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు ఆయన తెలిపారు. బుధవారం కొత్తగూడెం శ్రీరామచంద్ర డిగ్రీ కళాశాల నందు ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లో ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కు సంబంధించి సామాగ్రిని తీసుకొని అధికారులు వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల వద్ద త్రాగునీరు మరియు పోలింగ్ కేంద్రాల్లో విద్యుత్ లైట్లు మరియు ఫ్యాన్లు ఖచ్చితంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తాసిల్దార్లను ఆదేశించారు. పోలింగ్ కేంద్రాలలోకి ఓటర్లను ఓటర్ రికగ్నైజేషన్ సెంటర్ ద్వారా నిశితంగా పరిశీలించిన తర్వాతనే లోపలికి అనుమతించాలని ఆదేశించారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ఒక ఏఎన్ఎం అత్యవసర వైద్య సహాయం అందించేందుకుగాను అందుబాటులో ఉండాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ అనంతరం అధికారులు పోలింగ్ సామాగ్రిని నిర్దేశిత పద్ధతి ప్రకారమే ప్యాకింగ్ చేసి నేరుగా నల్గొండ రిసెప్షన్ సెంటర్ కు చేర్చవేయాలి అన్నారు. నల్గొండ రిసెప్షన్ సెంటర్లో ఎవరికైతే డ్యూటీ వేసిన అధికారులు 27వ తారీకు ఉదయమే అక్కడికి చేరుకోవాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల వద్ద 100 మీటర్ల లోపు ఎవరిని అనుమతించరాదని, అంటే ఇష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించటం.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, ఎలక్షన్ సూపరిడెంట్ ధారా ప్రసాద్, ఎన్ఐసి అధికారి సుశీల్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# చిల్డ్రన్స్ హోమ్ సీఏఆర్ఏ సెంటర్, జైలును సందర్శించి న్యాయమూర్తి

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*

భద్రాచలం స్థానిక జ్యూడిషల్ మేజిస్ట్రేట్ చైర్మన్ అఫ్ లీగల్ సర్వీసెస్ హోదా లో స్పెషల్ సబ్ జైల్, చిల్డ్రన్స్ హోమ్ ను మంగళవారం జ్యుడిషియల్ ఫస్ట్‌క్లాస్ ఆఫ్ మేజిస్ట్రేట్ న్యాయమూర్తి వీ.శివనాయక్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ వారి ఆదేశానుసరం ఇలా ప్రతినెలా సందర్శిస్తామని, హోమ్ లో చిన్న పిల్లలు,వృద్ధులు సౌకర్యం గా ఉన్నారా లేక ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అనేది ముఖ్యమని, జైలు లో ప్రిసనర్లు కి సదుపాయాలు గురించి ఈ కార్యక్రమం ఉంటుందని తెలియచేశారు.




# టెన్త్ ఫలితాలలో రాష్ట్రంలోనే న్యూవిజన్ బెస్టు

## ప్రతి విద్యార్థికి తొలిమెట్టు టెన్త్ ఫలితాలే

## న్యూవిజన్ విధ్యాసంస్థల చైర్మన్ సి.హెచ్.జి.కె. ప్రసాద్

*ఖమ్మం విద్యా విభాగం ఫిబ్రవరి 25, ప్రభాత వార్త:*





టెన్త్ ఫలితాలలో న్యూ విజన్ స్కూల్ రాష్ట్రంలోనే బెస్ట్ స్కూల్ అని, ప్రతి విద్యార్థికి తన జీవితంలో మొట్టమొదటి ఫలితాలను ఇచ్చేది పదవ తరగతి ఫలితాలేనని న్యూవిజన్ విధ్యాసంస్థల చైర్మన్ సి. హెచ్. జి. కె. ప్రసాద్ అన్నారు. నగరంలోని న్యూవిజన్ పాఠశాలలో పదవతరగతి 2024 25 బ్యాచ్ ఫేర్వెల్ పార్టీ మంగళవారం అట్టహసంగా జరిగింది. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ విద్యను అభ్యసించే ప్రయాణంలో 10వ తరగతి ఒక మైలురాయి అనీ, దీనిని దాటే సమయంలో ఒత్తిడికి గురికాంకుండా ప్రణళికతో చదివితే మంచి మార్కులు సాధిస్తారని అన్నారు. పదవ తరగతి పబ్లిక్ పరీక్షలో ప్రతి ఏడాది ఉత్తమ గ్రేడ్ పాయింట్ల తో తెలంగాణ రాష్ట్రంలోనే న్యూవిజన్ అగ్రశ్రేణి ఫలితాలను సాధించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా పాఠశాల అకాడామిక్ డైరెక్టర్ సి. హెచ్. కార్తీక్ మాట్లాడుతూ.. విద్యార్థులు జీవితంలో ఎదగాలంటే మొదటిగా ఎదుర్కొబోయే 10వ తరగతి పరీక్షల్లో మంచి మార్కులతో విజయం సాధిస్తే మిగత పరీక్షల్లో కూడ విజపదంలో ప్రయాణిస్తారని తెలిపారు. ఎస్. ఎస్. సి 202425 పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థినీ విద్యార్థుల విజయం కాంక్షిస్తూ పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించాలని ఆశిస్తూ... పాఠశాల దశ నుండి కళాశాల దశకు వెళ్ళే విద్యార్థులకు వీడ్కోలు పలుకుతూ నిర్వహించే ఈ ఆత్మీయ సమ్మేళనం ఎంతో ప్రాధాన్యతను సంతరించుకుందని తెలిపారు. పాఠశాల ప్రిన్సిపాల్ అబాద్ అలీ మాట్లాడుతూ విద్యార్థి దశలో అత్యంత కీలకమైన పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదువుకొని పరీక్షలు వ్రాస్తే మంచి మార్కులు సాధించడం సులభమని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సి. హెచ్. గోపిచంద్, జె. వి. మైఖేల్, సి. హెచ్. మాధవి, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# ఐటిసి జామాయిల్ రైతులకు అండ

**-ఐటీసీ అందించిన మేలురకం జామాయిల్ 40 వేల హెక్టార్ల విస్తీర్ణంలో సాగు చేస్తున్న రైతులు**

**-కొత్త వంగడాలతో 20శాతం అధిక దిగుబడి**

**-జామాయిల్ పంటలోఅత్యధిక దిగుబడులు సాధించిన26 మంది రైతులకి ఏరియా వైజ్‌గా అవార్డు లు**

**-సబ్సిడీ ప్రోత్సాహకాలు తోపాటుగా అవార్డుల అందిస్తున్న ఐ టి సి**

*సారపాక, ఫిబ్రవరి 26,ప్రభాతవార్త:*




ఆసియా ఖండం లో అతిపెద్ద పేపర్ కర్మాగారంగా పేరుగాంచిన ఐటిసి పిఎస్‌పిడి లో ప్లాంటేషన్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో రైతు సదస్సు ను ఏర్పాటు చేశారు.. ఈ సమావేశం లో జామాయిల్ పంట లో అత్యధిక దిగుబడి వచ్చిన రైతుల్ని గుర్తించి వారికి అవార్డులను అందజేశారు. ఈ సమావేశంలో ఐటీసీ ఉన్నత అధికారులతో పాటు నాలుగు రాష్ట్రాల వ్యాప్తంగా ఉన్న పలువురు రైతులతో పాటుగా కృషి విజ్ఞాన కేంద్రం నుండి సైంటిస్ట్ లక్ష్మి నరసమ్మ , ఆచార్య ఎన్జీరంగా విశ్వవిద్యాలయం నుండి ప్రొఫెసర్ రాంప్రసాద్ కూడా రైతు సదస్సులో పాల్గొన్నారు. ప్లాంటేషన్ విభాగపు అధికారిణి ఉషారాణి మాట్లాడుతూ ఉన్నత వంగడాలతో సృష్టించిన క్లోనింగ్ మొక్కలు కోర్ క్లస్టర్ ఏరియాలో మొక్కను రెండు రూపాయలు అందించడం జరుగుతుందని , 250 కిలోమీటర్ల పరిధి ఉన్నవారికి మూడు రూపాయలకు అదే మొక్కను అందించడం జరుగుతుందని చెప్పారు. ప్రపంచ నాణ్యత కలిగిన క్లోన్స్ ను బెంగళూరు ఐటీసీ ఎల్ ఎస్ టి సి వారి ఆధ్వర్యంలో రూపొందించినటువంటి కొత్త వంగడాలను మాత్రమే రైతులుకి అందిస్తున్నట్లు దీని ద్వారా దిగుబడి పెరిగే రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నట్లు తెలిపారు. రైతు సదస్సులో పలువురు రైతులు ని ఘనంగా సన్మానించి వారికి ఐటిసి మేమెంటోలను ఐటీసీ రాజేష్ పొన్నూరు డివిజనల్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుకి , స్వయం సహాయక గ్రూపులకు ఐటిసి ఆర్థిక సహాయ సహకారాలతో పాటుగా మీకు ఇచ్చే మొక్కకు సబ్సిడీ తోడ్పాటుతో పాటు, మేము కలప కి సరైన గిట్టుబాటు ధర కల్పిస్తూ, కొత్త వంగడాలను మీకు అందిస్తూ అధిక దిగుబడులు కోసం సరైన సూచనలు సలహాలతో రైతుకు ఎల్లవేళలా అండగా ఉంటామని తెలిపారు. ఐటీసీ సంస్థ దాదాపు 30 నుంచి 40 కోట్లు మొక్కల పరిశోధనలకు వెచ్చిస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా రైతుకి అన్నివేళలా అందుబాటులో ఐటిసి మేనేజ్మెంట్ ఉంటుందని రైతుకు దిగుబడి తగ్గట్లుగానే గిట్టుబాటు ధర ఉంటుందని రాబోయే కాలంలో జామాయిల్ కు మరింత డిమాండ్ పెరిగే అవకాశం ఉందని తెలిపారు. డిమాండ్‌కు తగ్గట్లుగానే జామాయిలు రైతులు విరివిగా నాటినట్లయితే వారికి ఐటిసి అండగా ఉంటుందని , దళారు వ్యవస్థ లేకుండా ఐటిసినే కలపను తిరిగి కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. కోట్ల మొక్కలు సబ్సిడి తో రైతు లకి అందించామని పేర్కొన్నారు. ఆచార్య జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం నుండి ప్రొఫెసర్ రాంప్రసాద్ మాట్లాడుతూ .. అత్యధిక ఉత్పత్తి రావడానికి నేల నేల యొక్క స్వభావాన్ని ఎలా మెరుగుపరుచుకోవాలో రైతులకు పలు సూచనలు చేశారు. కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ లక్ష్మీ నారాయణమ్మ మాట్లాడుతూ చీడ పీడల నుండి జామాయిల్ తోటను ఏ విధంగా కాపాడుకోవాలో సస్యరక్షణ చర్యలను తీసుకోవడంతోపాటు రైతులు ఏ ఏ మేలుకవలను పాటించాలో రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఐటీసి యూనిట్ హెడ్ శైలేంద్ర సింగ్ ,ఐటీసీ యూనిట్ ఫైనాన్స్ హెడ్ రాజశేఖర్, ప్లాంటేషన్ జనరల్ మేనేజర్ జగదీష్ తమక్, ఐ డి సి జిఎం హెచ్ ఆర్ శ్యామ్ కిరణ్, విశ్వకర్మ , సురేష్ రెడ్డి ప్లాంటేషన్, రా మెటీరియల్ ఉన్నతాధికారులు తో పాటుగా పెద్ద ఎత్తున నాలుగు రాష్ట్రాల నుండి రైతులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన ఓఎస్డీ, ఏఎస్పీ

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

దుమ్ముగూడెం గ్రామంలో ఉన్న పోలింగ్ కేంద్రాన్ని కొత్తగూడెం ఓఎస్డీ పరితోష్ పంకజ్, భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్‌కుమార్‌సింగ్‌లు మంగళవారం పరిశీలించారు. ఈ నెల 27వ తేదీన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్ జరగనున్న దృష్ట్యా దుమ్ముగూడెం గ్రామంలో ఉన్న జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఉన్న పోలింగ్



కేంద్రాన్ని వారు పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాన్ని, పరిసర ప్రాంతాలను పరిశీలించారు. పోలింగ్ సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు. వారి వెంట దుమ్ముగూడెం పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.